సంపుటి 41 సంచిక 120 ఆగస్టు 2019

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



## విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........................................................................ 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె..................................................................................... 3

### శీర్షికలు

శ్రావణమాస విశిష్టత ........................................................................................... 5

తెలుగు భాషా శాస్త్రజ్ఞులు - రాజగోపాల్ మద్దాళి......................................................................... 9

రామరసాస్వాదన - పెయ్యేటి రంగారావు................................................................................. 15

పాట నేర్చుకుందామా/పాడుకుందామా.................................................................................... 17

మంచి స్నేహితులు -కన్నెగంటి అనసూయ................................................................................ 19

సంగీత నాదామృతం - డా. పద్మ మల్లెల................................................................................. 20

చిరాయువు - పెయ్యేటి శ్రీదేవి............................................................................................ 23

శ్రీ తెలుగు వ్యాకరణ పుట్టుక - ఉమామహేశ్ శనగవరపు................................................................. 29

అమెరికోర్టులూ-కారాగారాలు వంగూరి చిట్టెన్ రాజు..........................................................32

పేదకవి (ఫిరదౌసి)............................................................................................ 37

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |


# సంపాదకీయం

సిడ్నీ తెలుగువారి మాసపత్రిక వాహిని పాఠకులందరికీ శుభవందనాలు. శుభప్రదమైన ఈ శ్రావణమాసంలో పండుగలు, వ్రతాలు ఎన్నో సత్కార్యాలతో పండుగ వాతావరణం నెలకొని ఉంటుంది కదా మన భారతీయులందరికీ. అంతేకాకుండా డబ్భైమూడవ స్వాతంత్ర దినోత్సవానికి ఒక ప్రత్యేకత జమ్మూ కాశ్మీర్ సంపూర్ణంగా భారతదేశంలో విలీనం చేయడంతో స్వతంత్ర భారతదేశంలో కొత్త అధ్యాయం లిఖించారు ఎట్టకేలకు.

పాతనీరు పోయి కొత్తనీరు వచ్చిన చందాన ఎపుడూ ఒకే రీతిన కాకుండా పనులను విభిన్నంగా చేపడుతూ నలుగురిచే శభాష్ అనిపించుకున్ననాడు, చరిత్రలో ఒక పేజీ వారికి తప్పక కేటయించబడుతుంది. ఆ చేసే పని నలుగురికి ఆమోదయోగ్యంగా ఉంటే ఏ రంగంలోనైనా అభివృద్ధి త్వరితగతిన సాధించడం కష్టమేమి కాదు. సాంకేతికంగా మనం పురోభివృద్ధి చెందుతున్నమా లేదా అని ప్రశ్నించుకున్నపుడు, ఎంతవరకు టెక్నాలజీ మనకు ఉపయోగపడుతోంది, మనవరకు, చుట్టుపక్కలవారికి, సమాజానికి, దేశానికి ఇలా అందరికి సద్వినియోగం అవుతోందా? దుర్వినియోగం అవుతోందా? అన్న విషయం గురించి ఆలోచించాలి. మనిషికి మనిషికి మధ్య సత్సంబంధాలు నెలకొని ఉంటున్నాయ లేక ఈ అభివృద్ధి మనషుల మధ్య మరింత దూరాన్ని పెంచుతోందా అనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

మన వాహిని మాసపత్రికకోసం ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి శ్రీమతి కన్నెగంటి అనసూయ గారు బాలల కథలు ఇవ్వగలనని తెలియచేసారు. వాహిని మాస పత్రికకై వనితలకు, బాలలకు ఇకపై ఒక ప్రత్యేక పేజీని కేటాయించాలని ఒక ఆలోచన. ఈ మాసం వాహినిలో బాలవాహిని పేరిట సామెతలు, బాలల నీతి కథ అందిస్తున్నాము.

స్థానికంగా చిన్నారులు, యువత మరియు పెద్దవారు మన అచ్చ తెలుగులో మీ భావనా తరంగాలను వాహిని లో ప్రచురణకై పంపగలరని ఆశిస్తున్నాము.

వాహిని ప్రకటనదారులకు, రచయిత/త్రు లకు,పాఠకులకు స్వాత్రంత్య దినోత్సవ శుభాకాంక్షలు.

మన తెలుగు తేజాలందరికి శుభప్రదమైన ఈ పండుగ సీజన్ మిమ్మల్ని ఆనందడోలికలలో ఉంచగలదని భావిస్తూ, ప్రస్తుతానికి మీ నుంచి శెలవు తీసుకుంటూ.....

మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి 0438293687


vahini@sydneytelugu.org


## ఎగ్జిక్యూటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475



కమిటీ మెంబర్: నరసింహరావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరుస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the July edition of the Secretary's Report.

July is start of 2nd half of the year and start of the new financial year, and for most of us it's time to prepare and file individual income tax returns. The EC has now finalised finances for the 2018-2019 financial year and auditing is in progress. Finance statements for year 2018-19 will be sent to all life members where we have email addresses. If anyone has not received in the next few weeks, please contact me or any EC member.

This year, July we had the Guru Purnima. The full moon day in the month of Ashadha (July-August) is celebrated as Guru Purnima. This sacred day marks the very first transmission of the yogic sciences from Shiva – the Adiyogi or first yogi – to the Saptarishis, the seven celebrated sages. Sadhguru explains that the Guru Purnima, one the first 3 full moons after the Summer Solstice, is a very powerful situation for those who are on the spiritual path. He explains that the subcontinent has always been referred to as the Karma Bhoomi, a place where because of certain natural forces, there is an advantage for those working to take destiny into their hands. Social media has showcased the grand nature of these celebrations in both our Telugu community in Sydney and globally.

**Upcoming Events**

Lord Vinayaka Idol making event

Date: 1/09/2019; time: 10am to 12 noon (Sunday) TBC

Venue:

Eastwood Public School,

**2019 – AGM**

Pencilled in to be held on 14th or 21st September 2019

Venue: TBA

**Deepavali 2019**

Pencilled in for 02/11/2019 – New Committee to review and confirm

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association Inc.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రావణమాస విశిష్టత



భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలలో ప్రతి నెలకు ఒక విశిష్టత ఉందని చెప్పవచ్చు. అన్ని మాసాలకంటే శ్రావణ మాసానికి ప్రత్యేకత ఉంది. శ్రావణ మాసం వస్తూ వస్తూనే పండుగలను తీసుకొని వస్తుంది. పౌర్ణమినాడు చంద్రుడు ఏ నక్షత్రానికి దగ్గర ఉంటాడో ఆ నెలకు ఆ నక్షత్రం పేరు వస్తుంది. శ్రావణ నక్షత్రం దగ్గరకు చంద్రుడు ఉన్నప్పుడు ఆ పౌర్ణమికి ముందు పదిహేను రోజులు, తర్వాత పదిహేను రోజులను శ్రావణ మాసంగా చెప్పవచ్చు.

చంద్రమానం ప్రకారం తెలుగు నెలలలో ఐదవమాసం శ్రావణమాసం. సకలదేవతలకు, పూజలకు, వ్రతాలకు శుభప్రదమైన నెల. కలియుగదైవం శ్రీవేంకటేశ్వరుడు జన్మించిన శ్రావణా నక్షత్రం. లక్ష్మీ దేవికి ఈ నెలలో రోజు ఉదయం, సాయంత్రం మహిళలు దీపారాధన చేస్తే దీర్ఘసుమంగళీయోగం, అష్టైశ్వర్యాలు లభిస్తాయని నమ్ముతారు. తిథులతో సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పండుగలు, పూజలు చేసే అత్యంత శుభప్రదమైన మాసం ఇదే.

విష్ణుమూర్తి జన్మనక్షత్రమైన శ్రవణ పేరుతో ప్రారంభమైన ఈ మాసంలో ప్రతి మంగళ, శుక్రవారాలు మహిళలు ఎంతో శుభప్రదంగా బావిస్తారు.

శ్రావణమాసం అంటే శుభమాసం. దీనిని నభో మాసం అని కూడా అంటారు. నభో అంటే ఆకాశం అని అర్ధం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ మాసంలోని ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి , గరుడ పంచమి పుత్రాదా ఏకాదశి, దామోదర ద్వాదశి, వరహ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుంది. వివాహాలు, నోములు, వ్రతాలు,

పూజలు, శుభకార్యాలతో సందడిగా ఉంటుంది. పురాణాల ప్రకారం పాలసముద్ర మథనంలో ఉద్భవించిన హాలాహలాన్ని పరమ శివుడు శ్రావణమాసంలోనే సేవించి నీలకంఠుడిగా లోకాన్ని ఉద్ధరించాడు అని చెపుతారు.

శుభ మంగళాలు పలికే మంగళవారానికి ప్రత్యేకత ఉంది. ఈ రోజున గౌరీదేవిని పూజిస్తారు. పసుపు ముద్దను తయారు చేసి కుంకుమ, పూలు అక్షింతలతో పూజలు నిర్వహిస్తారు. కొత్తగా వివాహమైన మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. మంచి భర్త లభించాలని అవివాహితులు, తమ వైవాహిక బంధం సజావుగా సాగాలని వివాహితులు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు.

శ్రావణమాసం మొదలైన నాలుగో రోజునే వచ్చే పండుగ నాగపంచమి. శివుడి ఆభరణమైన నాగేంద్రుడిని పూజించడం హైందవ ఆచారం. పాలు, మిర్యాలు, పూలతో నాగదేవతను పూజిస్తారు. వెండి, రాగి, రాతి, చెక్కలతో చేసిన నాగ పడగలకు భక్తులు అభిషేకం చేస్తారు.

సంతానం లేని వారు భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్ల ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు చేసి, ఉపవాసం ఉంటే మంచి సంతానం కలుగుతుంది. అందుకే దీన్ని పుత్రద ఏకాదశి అన్నారు.

శ్రావణ మాసంలోని పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. కథలో పూర్వం చారుమతి దేవి అనే భక్తురాలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి అష్టైశ్వర్యాలను పొందింది.

శ్రావణం చంద్రుడి మాసంకూడా. చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణంగా మనస్సు మీద ప్రభావం చూపే మాసం. ఈ మాసంలో రవి సంచరించే నక్షత్రాల ప్రభావం చంద్రుని మూలంగా మన మీద ప్రభావం చూపుతాయి. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించి, మంచి కలిగించడానికి, ధర్మాచరణాలను పండుగగా ఆచరించడం నియమం. మనస్సు మీద మంచి ప్రభావం ప్రసరించి పరమార్థం వైపు మళ్లించి మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వల్ల కలిగే అస్తవ్యస్త అనారోగ్యాల నుంచి తప్పించుకోవడానికి, మంచి ఆరోగ్యాన్ని పొందడమే శ్రావణ మాసంలో వచ్చే పండుగలలోని ఆచారాల ముఖ్యోద్దేశం.

❖❖❖❖❖




❖❖❖❖❖

## వాహిని పాఠకుల స్పందన

25 సంవత్సారాలు పూర్తి చేసుకున్నందుకు వాహిని మాస పత్రిక ఎడిటర్, శ్రీమతి విజయ మాధవి గొల్లపూడి గారికి శుభాభినందనలు. అన్ని వివరంగా ఇచ్చిన ఎడిటోరియల్లో తెలుగు భాషపై మీకున్న అభిమానం తెలియజేస్తున్నాయి. డాక్టర్ సి. నారాయణ రెడ్డి గారి జ్ఞాపకాలతో డాక్టర్ వంశీ రామరాజు గారు అందించిన "సినారె గుర్తు కొస్తున్నారు" చాలా బాగుంది. వంశీ సంస్థను ప్రారంభించిన సి నారాయణ రెడ్డి గారు తనకెంత ప్రాణమో రామరాజు గారు ఇచ్చిన అక్షర రూపం అద్భుతంగా ఉంది.

ఎన్నో విషయాలు తెలుసుకున్నాము. డి. కామేశ్వరి గారి "కాలంతో కదలాలి" ఆధునీకరణకు నాంది పలుకుతున్నట్లుగా ఉంది. ఈ రోజుల్లో అన్ని రంగాల్లో అమ్మాయిలు ముందుకు పోతున్నారు. అబ్బాయిల ఆలోచన విధానం మారాలి. వాహిని సాహితి సదస్సులో సాహితి సౌరభాలు అందించిన ఫోటోలు, విశేషాలు మనోహరంగా ఉన్నాయి.

షామీర్ జానకి దేవి, హైదరాబాద్

సెల్: 9394611037


❖❖❖❖❖








❖❖❖❖❖




❖❖❖❖❖





## భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



# తెలుగు భాషా శాస్త్రజ్ఞులు – శ్రీ భద్రిరాజు కృష్ణ మూర్తి - పరిచయం – రచనలు

శ్రీ రాజగోపాల్ మద్దాళి, సిడ్నీ



భాషాశాస్త్రం (Linguistics) అనేది భాష స్వరూపం, సందర్భం, అర్థం యొక్క విశ్లేషణ . భాషా శాస్త్రానికి (linguistics/ philology) పుట్టినిల్లు భారత దేశం. మహర్షి పాణిని రాసిన అష్టాధ్యాయి, మహర్షి పతంజలి రాసిన మహాభాష్యం లాంటి రచనలు ఈనాటికి ప్రపంచంలో ఏ భాషలోను లేవు అని నిర్ద్వందంగా గర్వంగా మనం చెప్పుకోవచ్చు. ఎందుకంటే భాషకి ఒక నిర్మాణం ఇవ్వడం, రూపాన్ని కూర్పు చెయ్యడం అనేది ఊహకి అందని కార్యం. ఎందుకంటే భాషని వర్ణించాలంటే మరలా భాషనే వాడుకోవడం తప్ప మార్గం లేదు.

అయితే తెలుగుకి వచ్చేసరికి భాష పై అంత విస్తృతంగా పరిశీలన జరగలేదనే చెప్పుకోవచ్చు. ఒకవేళ చేసినా అవి వ్యాకరణం పైనే ఎక్కువగా దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. భాష పై పరిశోధనలు మళ్ళా తెలుగులో 19వ శతాబ్దం వరకు గాని పుంజుకోలేదు. ఇలా పరిశోధన చేసిన వారిలో మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు(ప్రాచీనాంధ్రభాషాస్వరూపం),చిలుకూరి నారాయణ రావు గారు(ఆంధ్రభాషాచరిత్ర), గంటిజోగిసోమయాజి గారు(ఆంధ్రభాషావికాసము), గిడుగు రామమూర్తి గారు, గురజాడ అప్పారావు గార్లను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. అంతటి ప్రముఖమైయిన కోవకి చెందిన వారు శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి గారు.

వీరి జననం 19 jun 1928 ఒంగోలు లో. వీరు 1957 లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం లో భాషాశాస్త్రం లో Phd పొందారు . వారు ఎంచుకున్న thesis 'Telugu verbal bases - A comparative and descriptive study' ( తెలుగు లో ధాతు మూలాలు - వాటి విచారణ ) . ఇది మన బాష లో వర్ణ నిర్మాణం, పద నిర్మాణం మీద వచ్చిన సాధికారిక పరిశోధన. ఆ తరువాత వీరు భారత దేశానికీ తిరిగి వచ్చి ఉస్మానియా యూనివర్సిటీ లో 1962 లో భాష శాస్త్రం విభాగం స్థాపించి దానికి ఆచార్యులుగా 1988 వరకు కొనసాగారు. 1986 nunchi 1993 వరకు హైదరాబాద్ లో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయానికి కులపతి గా పని చేశారు. ఇవే కాక విదేశాలలో ఉన్న అనేక విశ్వవిద్యాలయాలలో ఆహుత ఆచార్యులుగా పని చేశారు.

తెలుగు భాష మీద గత 100 ఏళ్ళు గా పరిశోధనలు జరుగుతున్నా కృష్ణమూర్తి గారి పథం చాలా విలక్షణమయినది. వీరు ఆంధ్ర భాష పైన చేసిన పరిశోధన పరి పరి విధాలుగాను లోతు గాను ఉన్నది. తెలుగు దాని మౌలిక స్వరూపం, చరిత్ర, వ్యాప్తి, వికాసం, నవీకరణ, మార్పు, అనువాదం, విమర్శ, సమాజం సంస్కృతిపై పరస్పర ప్రభావం ఇలా విస్తృతంగా వుంది. ఇలా తెలుగు భాష పై ఇంతలా సమగ్రమయిన విచారణ చేసిన వారు బహుశా భద్రిరాజు ఒక్కరే అనడం అతిశయోక్తి కాదు. వీరు 11 Aug 2012న శివైక్యం చెందారు.

భద్రిరాజు గారు చేసిన మహత్కార్యాన్ని పూర్తిగా చెప్పుకోవడానికి ఈ వ్యాసం సరిపోదు కనుక క్లుప్తంగా మీకు వారి పరిశోధన, రచననలోని కొన్ని అంశాలు మీ ముందు పెట్టడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వీరు చేసిన కొన్ని రచనలు సంపుటిగా ఒక పుస్తక రూపం **'భాష, సంస్కృతి, సమాజం'** అనే పేరుతో వెలువడింది. ఇప్పుడు ప్రస్తావించే అంశాలు ఆ పుస్తకం నుండి గ్రహించినవే.

**మూడు వేల ఏళ్ళ క్రితం తెలుగు సంస్కృతి ఎలా ఉండేది?**

తెలుగు ద్రావిడ భాషా కుటుంబం నుంచి వచ్చినది. ఈ కుటుంబం మధ్యప్రదేశ్-కన్యాకుమారి మధ్య ఉన్న ప్రదేశము లో ఎక్కువగా వాడకం ఉన్నది. బీహార్, బెంగాల్ ఇంకా నేటి పాకిస్తాన్ పశ్చిమ రాష్ట్రంలో బ్రాహుయీ భాష కూడా ద్రావిడ కుటుంబానిదే అని వీరి ప్రతిపాదన. జన్యలక్షణాల ఆధారంగా ద్రావిడ మాతృక భాష నుండి తెలుగు-గోండి భాషలు, తమిళం-కన్నడ భాషలు రెండు ఉప కుటుంబాలుగా చీలడం దాదాపుగా మూడు వేల సంవత్సరముల క్రితం జరిగినదని చెపుతున్నారు. మొదటగా సంస్కృత ప్రాకృత పదాలు వచ్చి చేరాయి. ఆ తరువాత క్రమంగా పెర్షియన్, అరబిక్, ఇంగ్లీష్ డచ్ ఫ్రెంచ్ పోర్చుగీస్ పదాలు కూడా చేరాయి.

తొలి దశలో ఉన్న తెలుగు పదాలని ఇప్పుడు పరిశీలిద్దాం

౧. రాజు (ఱేడు) ఉండేవాడు. ఇంకొక వాడకం 'కో' . ఇది రాజుకి దేవుడికి వాడేవారు . ( తమిళం కోయిల్ )

- ప్రజలు పన్నులు ( వారి, కప్పం, తెర) కట్టేవారు
- ప్రెగ్గడ ( మంత్రి ) ఉండేవారు
- అమ్మ , అక్క, అయ్యా, అప్ప, అల్లుడు, తమ్ముడు
- గుడి కి మొదటి అర్థం ఇల్లు ( గూడు, గుడిసె ) . దేవుడి మందిరం అనేది అర్వాచీనం .
- అంబలి, కూడు, పాలు పెరుగు గంజి చల్ల అరిసె బూరె తేనే బెల్లం అప్పం దోస వడ
- గుడిసె , పెంకులు, మిద్దె , మేడ
- కోకలు స్త్రీలు పురుషులు సమానంగా వాడే పెద్ద వస్త్రం
- చెట్ల పేర్లు వందల్లో ఉన్నాయి - నేరేడు, మారేడు, ఉసిరిక , చింత, వేప, రాగి మర్రి మొ.
- గీకడం (వ్రాయడం) చదవడం లేమి (దారిద్ర్యం ) చెలిమి
- రుచుల పదాలు : తియ్య పుల్ల ఉప్ప కడు(కారం)
- సూర్యుడికి పొద్దు , చంద్రుడికి నెల , నక్షత్రాన్ని చుక్క అనేవారు
- అంకెలు: ఒకటి, రెండు, మూండు, నాలుగు, ఐందు , ఆఱు, ఏడు, ఎణ్ బది ,

**షష్టి విభక్తి "యొక్క" విచారణ**

ఈ వ్యాసం వారు 1950 సంవత్సరం లో రాశారు. ఇది వారి సూక్ష్మ పరిశీలనా పటిమకు ఒక్క మచ్చు తునక.

షష్టి విభక్తి - కిన్ కుం యొక్క లోన్ లోపల అని మనకు తెలుసు . కానీ మనకు తెలియని విషయం ఏమిటంటే "యొక్క" అని విభక్తి ఏ కావ్యం లోను ప్రయోగం చెయ్యబడలేదని అని చెపుతూ వాటికి కారణాలు సోదరహారణంగా వివరిస్తారు భద్రిరాజు గారు. వారి విశ్లేషణ ప్రకారం సంస్కృతం లో షష్టి విభక్తి "స్య" "యా:" ( రామస్య, సీతయా:) ల కు తుల్యాంగా ఏదయినా సామాన్య సంబంధ నిర్దేశకమయిన పదం కోసం వెదకటం 'యొక్క' అనే ప్రత్యయం ప్రయోగానికి మూలం అని వీరు తీర్మానించారు. ఎందుకంటే 'కి' / 'కు' చతుర్థి విభక్తి లోను, 'లోన్' / 'లోపల' సప్తమి లోను ప్రయోగాలు ఉండడంతో షష్టి విభక్తి సంస్కృత పండితులకి తెలుగు నేర్పించడం లో ఇబ్బంది ఏర్పడి ఉండి ఉంటుందని, అందుకనే నిర్దిష్టంగా షష్టి విభక్తి కోసం 'యొక్క' నిర్మాణం అయ్యి ఉంటుందని వీరి విశ్లేషణ.

అంతేకాక ఒక్క / యొక్క కి ప్రాచీన ద్రావిడ భాషలో 'ఓ' అనేది మూలం అని వీరి ప్రతిపాదన. ప్రాచీన ద్రావిడ భాషలో 'ఓ' అంటే 'సరిపడు / సంభందించు' అని అర్ధం.

**ఆధునిక భాషగా తెలుగు**

సమాజం లో వచ్చే మార్పులు భాష లో ప్రతిబింబిస్తాయి . భాష లో మార్పులు రావడం అంటే వ్యవస్థ లో మార్పులు రావడమే. మాట్లాడేవాళ్ళు అవసారాలు బట్టి భాష పెరుగుతుంది. ఆంధ్ర దేశం లో వచ్చిన రాజకీయ మార్పులు, టెక్నాలజీ మార్పులు , సాంస్కృతికంగావచ్చిన మార్పులు, వచన రచన ప్రాబల్యం ( నవల, కధానిక, వ్యాసం, సాంఘిక నాటకాలు) రేడియో, వార్తా పత్రికలు, సినిమాల వల్ల తెలుగు భాషాభివృద్ధికి ఒక నూతన శకం ఏర్పడిందని చెప్పొవచు. ఈ వికాసానికి గ్రాంధిక భాషని వదిలి శిష్టవ్యావహారానికి సన్నిహితంగా ఉన్న ఆధునిక శైలిని రచయితలందరూ నిరాఘాటంగా వాడడం ఒక కారణం. రెండోది తెలుగు పద జాలం లో వచ్చిన విస్తృతి . వీటికి ఉదాహరణగా:

- నూతన పద సృష్టి: injection కి సూది , సూది మందు అని. vasectomy కి పేగుమెలిక అని సృష్టించుకోవడం
- తెలుగు వార్తాపత్రికల భాష : తెలుగు భాష లో కొత్త పదాల నిర్మాణం, అనువాదం లేక ప్రయోగం వార్తారచయితులు చేశారు. మామూలుగా తెలుగులో లేని ఆలోచన విధానం ఒక కొత్త conceptual framework ద్వారా తెలుగు లో ప్రవేశించింది.

* ఒక అర్ధాన్ని వివిధ సందర్భాల్లో ఆరోపించడం Release అనే పదం వివిధ రూపాలుగా వాడబడింది - ఖైదీలను విడుదల చేయు; ప్రకటనలు విడుదల ; పుస్తకం విడుదల . అంటే
* సంస్కృతం నుండి వచ్చిన పదాలకి ఆధునిక అర్ధాలు ఆరోపించడం - ఆశ్రితపక్షపాతం ( favouritism) , క్షమాభిక్ష ( pardon) సచివాలయం ( secretariat)
* ఉన్న మాటలతో కొత్త భావం వచ్చేలా పదప్రయోగం - దొంగ సరుకు ( smuggled goods) ; పొడుపుమొత్తాలు ( savings)
* ఇంగ్లీష్ పదాలకి యధానువాదాలు చేసుకోవడం : ప్రాంతీయవార్తలు (local news) ; కుటుంబనియంత్రణ (family planning) ; వికేంద్రీకరణ ( decentralisation)

ఈ ఉదాహరణలో తెలుగు లో ఇంగ్లీషుకి తత్సమానమయిన పదం దొరకనప్పుడు దానికి ప్రత్యామ్న్యాయంగా సంస్కృత పదాలను ఎరువు తెచ్చుకోవడం గమనించవచ్చు. దీనినే వీరు 'conceptulisation in westernisation but Sanskritisation of expression'' అని చెపుతూ భాష అనువాదానికి కొన్ని మూల సూత్రాలని ప్రతిపాదించారు.




## 1862 లో రాసిన ఉత్తరం

"కడప జిల్లా... కలెక్టరు మేష్టరు మక్వే దొరగారి సముఖానకు బద్దెవోలు తాలుకా తహిశ్శిలుదారు కొప్పరపు వెంకటక్రిష్టయ్య వ్రాసుకొన్న అర్జి.

గడిచిన ఫిబ్రవరినెల తేది 24 దిన సాదరు చేయించిన నెం 24 రు హుకుములో గొడ్డవీడు గ్రామానకు సాలు గుజిస్తాలో 4-0-0 ప్రకారం పన్ను అచ్చుతూ ఉన్న కొందరి ఇనాములకు మిక్కిలి హీనంగా వక రూపాయి వంతు లైసెన్సు ట్యాకుసు పన్ను దాఖలు చేయడముకు కారణం వుండ్డదు గన్క తిరిగి విమర్శలో తెచ్చి తెలపవలశినదిగా నమూదు వున్నది. మవుజే మజుకూరు పయిసలాతి కాలమందు యీ వయినముల సంగతి బాగా విచారించి కేవలం బీదస్తితిలో వున్నట్టు తెలియబడినందుకు వక రూపాయ ప్రకారం శిఫారసు చేశినాను. రెండు రూపాయలకంటె యెక్కువ చెల్లించడముకు యంత మాత్రం అర్హులు కారు. గుగ్గిళ్లు అమ్ముకోవడమే జీవనం గల అయిదుగురికి రెండు రూపాయల వంత్తున దాఖల్ చెయ్యవలశినదిగా ఇప్పుడు శిఫారసు చేస్తూ ఆ గ్రామ లెక్కలను యిందుతో పంపిచ్చినాను. గనుక చిత్తగించి మంజూరు పుర్మాయించవలెను.

యిది గాక యిప్పుడు మూడు గ్రామాల లైసన్సు ట్యాక్సు లెఖ్ఖలు పెహరీస్తు ప్రకారం - యిందువల్ల పంపించుకున్నాను. చిత్తగించి మంజూరు వుత్తర్వు దయ చేయించవలెనని కోరుతున్నాను. యింత్తటితో తాలుకా యావత్తు గ్రామాల పయిమాయిషి వారి ఝూడా అయినది. యిది మంజురు అయి వాపసు వచ్చిన వెంటనే బేరీజు లెఖ్ఖలు పంపించుకొంటున్నాను.

తమ విధేయుడు,

౧౮౬౨ సంవత్సరం
ది.౧౬ మార్చి

కొ. వెంకట క్రిష్టయ్య
తహశ్శీలుదారు.

**మూలం**

'భాష , సంస్కృతి, సమాజం' Neelkamal Publications 2012

❖❖❖❖❖

తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని

FM 98.5 MHz
DAB 2000 Languages
Telugu Association, Sydney

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖


www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003


❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145


❖❖❖❖❖



SREENIVAS KUCHI
Registered Tax Agent & Accountant
VINS
Taxation Services
Level 1, Suite 37
48-50 George Street
Parramatta NSW 2150
O: (02) 9893 7877
M: 0413 362 797
F: (02) 9893 9566
Email: kuchi@vinstax.com
www.vinstaxation.com.au


TaxNET
AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti
Regd. Tax Agent
Ph: 9746 5858 Fax: 9746 5865
Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au


❖❖❖❖❖

# రామరసాస్వాదన

శ్రీ పెయ్యేటి రంగారావు, హైదరాబాద్



సాధన చేయుమురా, రామరసాస్వాదన చేయుమురా ||

వేదన తొలగునురా, నిత్యానందము కలుగునురా ||

౧. ఒకపరి పలుకుమురా, తారకమంత్రము నొకపరి పలుకుమురా
ఫలితము జూడుమురా, దాని ఫలితము జూడుమురా
విష్ణుసహస్రము చదివిన ఫలమే తప్పక కలుగునురా,
జీవా తప్పక కలుగునురా ||

౨. జీవభేదము లేదురా, కులమతాల నెంచడురా
భక్తి మాత్రమే వలయునురా, ముక్తినీయగ దలచునురా
ఉడుతకైనా, గుహునకైనా మోక్షము నిచ్చెను తెలియుమురా,
జీవా, మోక్షము నిచ్చెను తెలియుమురా ||

౩. నిధులవి ఎందుకురా? మరి భోగములెందుకురా?
భవబంధమ్ముల పెంచునురా, మోక్షముకడ్డుగ నిలుచునురా
నిశ్చల తత్వము, నిర్మోహత్వము నిలుపుకొని
భజనము చేయుమురా, రామరసాస్వాదన చేయుమురా
రామ రామ శ్రీరామ రామ జయ రామ రామ
రఘురామ రామ, పట్టాభిరామ దయగొనుమా ||

❖❖❖❖❖




❖❖❖❖❖

# SIRI SAMPADA'S

## TELUGU VOICE OF AUSTRALIA

## WHY INVEST WITH US ?

Duplex villas starting at just ₹34.99lakhs

Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44

Assured monthly returns Upto ₹15000 a month

THE WHITE VILLAS
JADCHERLA



+91 98854 54012 - +91 9908502222

SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com

In Association With

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

గానం: శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి రచయిత: శ్రీ శంకరంబాడి సుందరాచారి; సంగీతం – శ్రీ ఆర్.సుదర్శనం

మా తెలుగు తల్లికి మల్లెపూదండ (2)

మా కన్న తల్లికి మంగళారతులు (2)

కడుపులో బంగారు, కనుచూపులో కరుణ

చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి

గల గలా గోదారి కదలిపోతుంటేను

బిర బిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను

బంగారు పంటలే పండుతాయి

మురిపాల ముత్యాలు దొరలుతాయి

అమరావతీ నగర అపురూప శిల్పాలు

త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు

తిక్కయ్య కలములో తియ్యందనాలు

నిత్యమై నిఖిలమై నిలిచి యుండేదాక

రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి

తిమ్మరుసు ధీయుక్తి కృష్ణరాయని కీర్తి

మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక

నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం

జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !.......

https://www.youtube.com/watch?v=uqivXUY9teo

❖❖❖❖❖




# బాలవాహిని

## సామెతలు

- శెనగలెంత పుచ్చినా ధనియాలకంటే మేలే - A bad bush is better than the open field
- గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువ ఉండదు - A bad horse eats as much as a good one
- ఆడలేక మద్దెల ఓటిదని చెప్పినట్టు - A bad workman complains of his tools
- ఎన్ని నీళ్ళు పోసినా జల్లెడ నిండదు - A sieve that will never fill
- విత్తనం ఒకటి వేస్తే మొక్క మరొకటి మొలుచునా - A chip of the old block

## తాత:



బోసినవ్వుల గాంధీ తాత

నాన్నకు లేదా అమ్మకు నాన్నను **తాత** లేదా **తాతయ్య** (Grandfather) అంటారు.[1] అమ్మ నాన్నను **మాతామహుడు** అని మరియు నాన్న నాన్నని **పితామహుడు** అని కూడా అంటారు. తాత బ్రహ్మ దేవునికి మరోపేరు.

ఉమ్మడి కుటుంబంలో తాత పాత్ర గొప్పది, కొడుకులు, కోడళ్ళు, మనుమలు, మనుమరాళ్ళతో కూడిన పెద్ద సంసారాన్ని నాన్నమ్మ లేదా అమ్మమ్మతో కలిసి నడపడం ఆయన బాధ్యత.

పురాణంలో....

రామాయణంలో వాల్మీకి లవ కుశలను పెంచి, వారికి శ్రీరాముని గొప్పతనాన్ని చెప్పి, వారిని సన్మార్గంలో పెంచి, తాత అనే పదానికి మొదటిసారిగా అర్థం చెప్పినది వాల్మీకి మహర్షి.

మహాభారతంలో భీష్ముడు కౌరవులకు మరియు పాండవులకు ఇరువురికీ పితామహుడు కాబట్టి భీష్మ పితామహుడుగా గౌరవించబడ్డాడు.

భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి ఇచ్చిన మహాత్మా గాంధీని భారత ప్రజలంతా "గాంధీ తాత"గా పిలుస్తారు.కొంతమంది హిందు సంప్రదాయంలో తాత గారి పేరును మనవడికి పెట్టుకుంటారు. ఇది పెద్దల పట్ల మనకు గల గౌరవాన్ని సూచిస్తుంది. ఈ సంప్రదాయం మూలంగా తాత మరియు మనవడి పేర్లు ఒకటేగా ఉంటాయి.

# మంచి స్నేహితులు

**శ్రీమతి కన్నెగంటి అనసూయ, హైదరాబాద్**

అనగనగా ఒక ఊరిలో జాబిల్లి, పూవల్లి అనే ఇద్దరు అమ్మాయిలు ఉండేవారు. పూవల్లి వాళ్లూ ఆ వీధిలోకి కొత్తగా వచ్చారు. వచ్చిన కొద్ది కాలంలోనే జాబిల్లీ, పూవల్లీ ఇద్దరూ మంచి స్నేహితులు అయిపోయారు. పైగా ఇద్దరూ ఒకే వీధిలో ఉంటారేమో ఎక్కడికైనా ఇద్దరూ కలసే వెళ్ళి, వస్తూ ఉంటారు. అలా రోజూ బడికి వెళ్ళి, వచ్చేటప్పుడు దారిలో వారికి ఎన్నో పూల చెట్లు నిండా పూలతో అందంగా కనిపించేవి. జాబిల్లి వాటిని కోసేది కాదుగానీ, పూవల్లి మాత్రం రోజూ వాటిల్లో కొన్నింటిని కోసుకుని ఇంటికి తీసుకు వెళ్ళేది.

పూవల్లి అలా కోయటం జాబిల్లికి అస్సలు నచ్చేది కాదు. ఎన్నిసార్లు పూలు కోయద్దని చెప్పినా వినేది కూడా కాదు. ఎలాగైనా తన స్నేహితురాలిలో ఉన్న ఈ దురలవాటుని మానిపించాలనుకుంది. దాంతో..

"ఎందుకు రోజూ అలా పూలు కోస్తున్నావు?" అని అడిగింది ఒకరోజు జాబిల్లి పూవల్లిని.

" దేవుని పూజ కోసం తీసుకుని వెళుతున్నాను. " అని జవాబు చెప్పింది పూవల్లి.

" దేవుని పూజకు మన పెరట్లోమొక్కలకు పూసిన పూవులను కదా ఉపయోగించాలి. లేదంటే కొనుక్కోవాలి. అంతే కానీ ఇలా వేరే వాళ్ళ చెట్ల నుండి దొంగతనంగా కోసిన పూలతో దేవుని పూజ చేస్తే దేవుడు సంతోషించడంట తెలుసా? మా అమ్మ చెప్పింది. " అంది జాబిల్లి.

"కాదు. ఇలా దొంగతనంగా కోసి పూజ చేస్తేనే దేవుడు సంతోషిస్తాడు. ఎందుకంటే నేను పూలు కోస్తూ ఉండగా ఆ చెట్టుగల వాళ్లు చూస్తే నన్ను కొడతారు కదా. అది తెలిసి కూడా నేను పూలు కోస్తున్నానంటే నాది సాహసమే కదా! సాహసం చేసేవాళ్లంటే దేవునికి ఇష్టం " అంది పూవల్లి.

పూవల్లి సమాధానానికి ఏమి జవాబు ఇవ్వాలో తెలియలేదు జాబిల్లికి. కానీ పూవల్లిని మార్చగలననే అనుకుంది జాబిల్లి.

ఆ తర్వాత రెండు రోజులకు బడిలో పూవల్లి ఇంటిపని పుస్తకం పోయింది. ఎంత వెదికినా దొరకలేదు.

" కష్టపడి వ్రాసుకున్నాను. ఎవరు ఎత్తుకు పోయారో? వాళ్ళు గానీ నాకు తెలియాలి, వాళ్లని ప్రధానోపాధ్యాయుల దగ్గరకి లాక్కెళ్ళి శిక్ష పడేదాకా ఊరుకోను. " కసిగా అంది పూవల్లి.

విని ఊరుకుంది తప్ప ఏమీ మాట్లాడలేదు జాబిల్లి.

ఆ తర్వాత రెండు రోజులకు ఆ పుస్తకం అదే తరగతిలోని ఇంద్రవల్లి దగ్గర ఉందని పూవల్లికి తెలిసింది. అడగటానికి వెళుతూ వెళుతూ జాబిల్లిని తోడు రమ్మని అడిగింది.

"నేను రానని "ఖరాఖండీగా చెప్పేసింది జాబిల్లి.

" ఎందుకు రావు? నువ్వు నా స్నేహితురాలవు కదా? నా పుస్తకం ఇంద్రవల్లి దొంగిలించింది. అది నా పుస్తకమేనని నీకు తెలుసు. తెలిసినప్పుడు వచ్చి న్యాయం చెప్పాలి కదా నువ్వు.? ఎందుకు రానంటున్నావు " నిష్టూరంగా అంది పూవల్లి.

" ఇంద్రవల్లి చేసింది తప్పు కాదు కదా నీ దృష్టిలో..? ఏమని అడుగుతావు వెళ్ళి" అంది జాబిల్లి.

" ఎందుకు తప్పు కాదు? ఇంకొకళ్ళు కష్టపడి వ్రాసుకున్న పుస్తకం దొంగిలించటం తప్పుకాదా? పైగా నా దృష్టిలో అంతున్నావు?" ఆశ్చర్యపోతూ జాబిల్లి వైపు చూసింది పూవల్లి.

"ఇంకొకళ్ళు కష్టపడి నాటుకున్న మొక్క . ఎంతో శ్రద్ధతో నీళ్ళు పోసి పెంచుకున్నారు. అలాంటి మొక్కకు పూసిన పూలు కోస్తే దొంగతనం కాదు అన్నావు కదా! పైగా సాహసం అని కూడా అన్నావు. అదే సాహసం ఇంద్రవెల్లి కూడా చేసింది. సరస్వతీ దేవి సంతోషిస్తుంది. ఎంతో సాహసంతో దొంగతనం చేసి మరీ చదువుకుంటుంది అని. !" ఆ మాటల్లోని నిజాన్ని గుర్తించిన పూవల్లి తలొంచుకుంది.

❖❖❖❖❖

# సంగీత నాదామృతం

-డాక్టర్ పద్మ మల్లెల, సిడ్నీ



శ్రీ మైసూర్ వాసుదేవాచార్య

గత సంచికలో మన కర్ణాటక సంగీతంలో ఉన్న అట తాళం నుంచి ఏకతాళం వరకు గల 7 తాళాల గురించి తెలుసుకున్నాము కదా! ఇప్పుడు ఈ తాళాలో ఉండే అంగాలు మరియూ మిగతా వివరాల గురించి తెలుసుకుందాం. ముందుగా షడంగాలు , మరియు త్రయంగములు అనే తాళాంగాల వివరాల ను పరికించి చూస్తే షడంగములంటే 6 అంగములు వరుసగా లఘువు, ధృతము, అనుధృతము, గురువు, ప్లుతము మరియు కాకపాదము. వీటిలో మొదటి 3 లఘువు , ధృతము మరియు అనుధృతము చాలా ప్రధానమయినవి. వీటిని త్రయంగములని పిలుస్తారు. ఇవే

ముందు చెప్పిన 7 అలంకారాలలో వాడబడి కర్ణాటక సంగీతానికి ప్రత్యేకమయిన 35 తాళాల పట్టిక తయారుచేయబడింది. కనుక ఇప్పుడు ఈ త్రయంగముల గురించి తెలుసుకుందాం.

ముందుగా లఘువులోని భాగాలను పరికిస్తే ఒక దెబ్బ తరువాత వేళ్ళ లెక్కింపు అనే ముఖ్యమయిన విభాగాలున్నాయి. ఈ వేళ్ళ లెక్కింపు ఎప్పుడూ దెబ్బ తరువాత చిటికెన వేలు నుండి బొటనవేలు వయిపు లెక్కించాలి. తరువాత భాగమయిన ధృతములో రెండు విభాగాలున్నాయి. అవి ఒక దెబ్బ మరియు ఉసి. ఉసి అనగా దెబ్బ తరువాత చెయ్యి తిప్పి వెయ్యటమనమాట. ఇక అనుధృతము అనగా కేవలం ఒక దెబ్బ మాత్రమే.

ఇంతకు ముందు సంచికలలో చెప్పిన త్యాగరాజ కీర్తనలలోని స్వర జాతి మూర్ఛన అన్న వరస లోని జాతి అనే అంశం ఇక్కడ లఘువు అనే విభాగానికి కూడా వర్తిస్తుంది. ఈ లఘువుకు 5 జాతులున్నాయి. అవి వరుసగా తిశ్ర, , చతురశ్ర, ఖండ, మిశ్ర మరియు సంకీర్ణ జాతులు. ఈ లఘువుకు గల 5 జాతులు 7 తాళాలకు వర్తింప చేసి 35 తాళముల పట్టిక తయారు

చేయబడింది. ఇది మన కర్ణాటక సంగీతానికి తలమానికమైన విషయం. ఇక ఈ 'జాతి' ధృతమునకు మిగిలిన తాళాంగములకు వర్తించదు. ఇది మొదట అర్ధం చేసుకోవటానికి కొంచం కష్టం అనిపించినప్పటికి ఒక చక్కని పథకం. ఇక మిగిలిన తాళాంగాలన్నీ కలిపి 108 తాళాలు కూడా ఏర్పరచారు. అది ఒక సంక్లిష్టమయిన పథకం. వీటిలో కొన్ని తమిళ వాగ్గేయ కారుడయిన అరుణగిరి నాథర్ రచించిన తిరుప్పుగళ్ అనే రచనలు మాత్రమే కన పడు తాయి. వీటిని అంగ తాళం అని కూడా అంటారు. ఇప్పుడు సర్వ సాధారణంగా వాడబడే ఆది తాళం గురించి తెలుసుకుందాం. ధృవాది తాళాలలో గల త్రిపుట తాళం యొక్క చతురశ్ర బేధం ఆదితాళం అనబడుతుంది. ఇందులో ఒక చతురశ్ర లఘువు మరియు రెండు ధృతములు ఉంటాయి. కనుక ఇందులో 8అక్షర కాలాలు. అక్షరకాలం అంటే సంగీతంలో గమనానికి అనగా తాళానికి ప్రాధమిక కొలమానం. Time measurement లో second లాగా అన్నమాట. ఈ ఆది తాళాన్ని హిందుస్థానీ సంగీతంలో తీన్ తాళ్ అంటారు.ఇవికాకుండా మన సంగీతం లో చాపుతాళాలుకూడా ముఖ్యమైనవి. వీటిలో పైన చెప్పిన లఘు, ధృతము అనే విభాగాలు ఉండవు. ఇవి 3 రకాలు. ఖండ చాపు, మిశ్ర చాపు మరియు సంకీర్ణ చాపు మొదలయినవి.

ఇక ఎప్పుడూ మాట్లాడు కొంటున్న కీర్తనల పరంగా ఈ మాటు త్యాగరాజ కీర్తన కాకుండా కలయే మమ హృదయే అనే మైసూర్ వాసుదేవాచార్య గారి కాపీ రాగంలోని మహాలక్ష్మి పంచ రత్నం గురించి తెలుసు కుందాం. ఇది ఒక చక్కని సంస్కృత రచన. ఇది పైన చెప్పుకున్న త్రిపుట తాళం లోని మరియొక వ్యత్యాస మయిన ఖండ జాతి త్రిపుట తాళంలో ఉంది. పాఠకులక ఒక సందేహం రావచ్చు చక్కని తెలుగు త్యాగరాజ కీర్తన కాకుండా వేరే ఎందుకు అని. శ్రావణ మాస ప్రాశస్త్యమును మనసులో పెట్టుకొని ఈ కీర్తన తీసు కున్నాను. అదే కాకుండా పాఠకులకు ఒక కొత్త కీర్తన పరిచయం చేయాలనే ఉద్దేశ్యం.

ఈ కీర్తన పల్లవి:

"కలయే మమ హృదయే త్వాం కమలాలయే

కలి కలుష విదూర వాసుదేవజాయే"

అనగా కలి కాలంలోని దుష్ట స్వభావాన్ని పోగొట్టే వాసుదేవుని పత్నియైన కమలాలయ అయినటువంటి ఓ మహా లక్ష్మీ ఎల్లప్పుడూ నా హృదయమున వశింప మని అర్ధం.

అను పల్లవి:

"కలాప సుశోభిత సుందర కాయే కృపాలయే

కలాధర బింబ సన్నిభ సుఖ ప్రదచ్ఛాయే"

మధ్యమ కాల సాహిత్యం:

"కల్యాణ గుణ నికాయే కలధౌత ఖచిత మణి వలయే

కల భాషణ ప్రియే"

॥కలయే॥

చరణం:

“వారిజోద్భవాది ధ్యేయే వారిధి తనయే

వారిజ దళ విశాల నేత్రద్వయే వరేణ్యే

వారిత భక్త సంతాపనిచయే విశ్వ ప్రియే

వారిజాభి వ్యక్త మహోదయే సుహృదయే”

మధ్యకాల సాహిత్యం:

“వర ముని నారదాది హృన్నిలయే వర వర్ణినీ

కుంకుమాద్యర్చన ప్రియే

వర మందహాస శోభితాస్యే వరుణాద్యష్ట

దిక్పాలకాభి వంద్యే”

॥కలయే॥

విస్తరణ భీతిచేత ఈ కృతి యొక్క అను పల్లవి, చరణాలను వచ్చే సంచికలో విశదీకరిస్తాను. పాఠకులకు మరియొక సారి శ్రావణ మాస శుభాకాంక్షలందిస్తూ..... శెలవు

https://www.youtube.com/watch?v=OgZL0lEbYpw

https://youtu.be/VoW19Jp04sM

❖❖❖❖❖

# చిరాయువు

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైదరాబాద్

టి.వి.ఛానెల్ ' సమీర ' లో నూట తొంభయి తొమ్మిది సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని రెండువందల సంవత్సరం లోకి అడుగు పెట్టిన హనుమంతరావుని యాంకరు ఇంటర్వ్యూ చేస్తోంది.

' నమస్కారం హనుమంతరావు గారూ!'

'నమస్కారం అమ్మా.'

' మీరు ఈ రెందువందల పుట్టినరోజు ఘనంగా జరుపుకుంటున్నారు.  మీ స్పందనేంటి?'

' స్పందనేం లేదమ్మా.  స్పందించడానికి ఇప్పుడు ఎవ్వరూ లేరు.  నా స్నేహితులు గాని, బంధువులు, భార్య, పిల్లలు, ఇరుగు పొరుగువారు.......అసలా నాటి మనుషులెవ్వరూ లేరు.  ఈనాటి వారికి నేనెవరో తెలీక వింతగా చూస్తారు.  ఒంటరిగా బతుకుతున్నాను.  ఇప్పటికే నేను రెండు టీనేజ్ లు దాటాను.  ఆ దేముడింకా ఆయుర్దాయం ఎంత రాసాడో నా నుదుటి మీద.'

' మీరలా నిరుత్సాహ పడకండి హనుమంతరావుగారూ!  మా ' సమీర ' ఛానెల్ ఎప్పుడూ మీకు అండగా వుంటుంది.  మరి, మీరిన్నాళ్ళూ ఆరోగ్యంగా జీవించడానికి గల కారణాలు, మీ ఆరోగ్యసూత్రాలు మా ' సమీర ' ఛానెల్ ప్రేక్షకులకి చెబుతే అందరూ అలా ఆచరిస్తారు.'

' అలాగేనమ్మా చెబుతాను.'

****************************

' ఎలా ఐనా ఆనాటి రోజులే వేరు.  మాది చాలా పెద్ద కుటుంబం.  అందరం చాలా సరదాగా, సంతోషంగా వుండేవాళ్ళం.  నాకు ఒక తమ్ముడు, ఇద్దరు అక్కయ్యలు, ఒక చెల్లెలు వున్నారు.  మా నాన్నగారు స్కూల్లో తెలుగు మాస్టారు.  ఆయన గొప్ప తెలుగు పండితులు.  మా అమ్మ, నాన్న చేలా ప్రేమగా, అన్యోన్యంగా వుండేవారు.  అందరు దంపతుల్లా వాళ్ళు పోట్లాడుకోవడం నేనెప్పుడూ చూడలేదు.  అలాగే వాళ్ళ పిల్లలకి, అంటే మాకు చాలా ఆప్యాయతలు, ప్రేమలు నేర్పారు.  మంచి చదువులు చెప్పించారు.  ఆయన కళ్ళెదురుగా వుండాలని, ఫారిన్ సంబంధాలు వచ్చినా, మా అక్కలకి, చెల్లెలికి దగ్గర ఊళ్ళో సంబంధాలే చేసారు.  మాకూ మంచి సంబంధాలే వచ్చాయి.  నాన్న పదిహేను రోజుల కన్నా అక్కల్నీ, మనవరాళ్ళని, మనవల్నీ చూడందే వుండలేక, తరచు అక్కల ఇళ్ళకి వెళ్ళేవారు.

పండగలకి అందరం కలిసి దేముడి పూజలు చేసి, పిండివంటలు చేసి దేవుడికి నైవేద్యం పెట్టి, ఆ తర్వాతే అందరం కలిసి సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోంచేసే వాళ్ళం.  ఇలా వుండగా ఈ సంతోషం ఎంతో కాలం నిలవలేదు.  మేం సంతోషంగా వుండడం దేముడికే నచ్చలేదేమో!  హఠాత్తుగా నాన్నగారు కళ్ళు తిరిగి పడిపోయారు.  డాక్టరు వద్దకు తీసికెళితే హై బి.పి. అని చెప్పి మందులు రాసారు.  ఉప్పు, కారం, నూనె సరుకులు వాడద్దు అని చెప్పారు.  నాన్న రోజు బాగానే ఆహార నియమాలు పాటించారు.  అమ్మకీ సుగరు, కీళ్ళ నెప్పులు పట్టుకున్నాయి.  టి.వి.లో వచ్చే ఆయుర్వేద వైద్య విధానం, ఆరోగ్యానికి అరవై సూత్రాలు, రోగాలు తెచ్చే రుచులు, రోగాలు రాని రుచులు...... ఇలా అన్నీ చూస్తూ పాటించారు.  ఆరోగ్యాన్ని

కాపాడుకోవాలంటూ నాన్న అందర్నీ పాటించమన్నారు. అమ్మకి సరే.....బి.పి., సుగరు, మోకాళ్ళ నెప్పులు, దానికి తగ్గట్టు స్థూలకాయం అవడం వల్ల, మా అక్కయ్యలు కూడా ఇంచుమించు స్థూలకాయాల్లోకి వచ్చే ప్రమాదం వుందని, మా అందరికీ జాగ్రత్తలు చెప్పి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ, ఉప్పు, కారాలు లేకుండా చప్పిడిగా తినమన్నారు. పండగలకి, పబ్బాలకి అమ్మని స్వీట్లు చెయ్యొద్దని, అంతగా తినాలనిపిస్తే టి.వి.లో చూపించినట్లే బెల్లం, పంచదార లేకుండా ఖర్జూరంతో బొబ్బట్లు, నాన్ స్టిక్ వొంగడాల పెనం మీద బెల్లం లేకుండా నూనెలో వేయించని బూరెలు, ఉప్పు, నూనె లేని బజ్జీలు......ఇలా మామూలుగా చేసుకు తినే రకరకాల పిండివంటలు, వంటలు, కూరలు, ఉప్పు, కారం, నూనె, తీపి లేకుండా చెయ్యమన్నారు. అమ్మ అలాగే నాన్న చెప్పినట్లు, టి.వి.లో చెప్పిన విధంగా చెయ్యసాగింది. అన్నం మానేసి మూడు పూటలా పుల్కావులు, తరవాత గ్లాసెడు మజ్జిగ, పళ్ళ ముక్కలు, సలాడ్ లు, అన్ని రకాల మొలకలు...... ఇదీ రోజువారీ ఫుడ్. వారం రోజులదాకా అందరూ ఎలాగో తిన్నారు. తరవాత్తరవాత ' ఇక మేమీ చప్పిడి కూడు తినలేం నాన్నా. మేం బతకడం కోసం తినక్కర లేదు. తినడం కోసమే బతుకుతాం. వంద సంవత్సరాలు బతికి ఏం సాధించాలి నాన్నా? మరీ వార్ధక్యం వచ్చేదాకా బతకాలని ఆశేం లేదు. హాయిగా బతికిన నాల్రోజులూ మంచిగా తిని బతకాలి.' అంటూ తిండి వేదాంతం మాట్లాడారు.

ఇలా ఎవరూ తిండి విషయంలో జాగ్రత్తలు పాటించలేదు. నాన్న పాటించినా నీరసానికి తట్టుకోలేక మామూలుగానే భోజనం చేసేవారు. అమ్మకసలే ఓపిక లేదు. ఆవిడ భోజనమే చేసేది.

' కొత్త ఆవకాయ, మాగాయ, గోంగూర పచ్చడి, కందిపొడి రుచి తెలియాలంటే వేడి వేడి అన్నంలో శుభ్భరంగా కలుపుకుని ఇంత నెయ్యో, నూనో వేసుకుని తింటే, అందులో మీగడో, వెన్నో నంచుకుంటే అబ్బ.....! దాని రుచే వేరు! ఆ ఎండు చపాతీలతో ఏం తెలుస్తుందీ/ ఎలాగైనా స్వీట్లు గాని, పచ్చళ్ళు, ఊరగాయలు, కూరలు......ఏం చేసినా మన ఆంధ్రావంటలకి ప్రపంచంలో ఏ వంటలూ సాటి రావు. అందువల్ల మమ్మల్ని శుభ్భరంగా తిండి తిననీరా తమ్ముడూ! కావలిస్తే అన్నం మానేసి ఆ ఎండు రొట్టెలు, చప్పిడి కూరలు, పచ్చి కూరముక్కలు, పచ్చి ఆకులు నువ్వు తిని వెయ్యేళ్ళు హాయిగా బతుకు! నాయనా! మాకు మాత్రం తిండి విషయంలో ఆంక్షలు పెట్టకు.'

' అవునురా అన్నయ్యా! అక్కలు చెప్పినట్లు అవన్నీ నువ్వే తిను. మేం కూడా తినలేం.' అంటూ ఎవరూ తిండి విషయంలో జాగ్రత్తలు పాటించలేదు ఒక్క నేను తప్ప. నెలకోసారి మాత్రం అన్నీ వేసుకుని సుష్టుగా భోంచెయ్యడం, మిగిలిన అన్ని రోజులు నూనె లేని పుల్కావులు, పచ్చి కూరముక్కలు, మొలకలు తిని, వ్యాయామం చెయ్యడం...ఇలా క్రమబద్ధంగా జీవితాన్ని అలవాటు చేసుకున్నాను.'

' ఇంకా మీరు ఎన్నేళ్ళు బతకొచ్చు అనుకుంటున్నారు? మీకు అనారోగ్యం లాంటివి ఎప్పుడూ కలగలేదా?'

' భగవంతుడు ఎన్నేళ్ళు రాసి పెట్టుంటే అన్నేళ్ళు బతుకుతాను. పైగా మా అమ్మమ్మ ప్రతి పుట్టిన రోజుకి నా నెత్తిన నూనె పెట్టి ' వెయ్యేళ్ళు చిరంజీవిగా వర్ధిల్లు.' అంటూ దీవించేది. నిండు నూరేళ్ళకి బదులు కరువో కాలమో అని ఆబగా వెయ్యేళ్ళు వర్ధిల్లమని దీవించేసేది. ఇహ ఆవిడ దీవించిందంటే తిరుగుండదు. అందులో బాగా పూజలు చేస్తుందేమో, ఆవిడ వాక్శుద్ధి కూడా చాలా బలంగా వుండేది. ఇక ఆరోగ్యం విషయానికొస్తే మనిషన్నాక రోగాలు రాకుండా ఎలా వుంటాయి? మరీ కేన్సరు, సుగరు, బి.పి.లాంటివి కాకుండా అడపా దడపా దగ్గు, జ్వరాలు వస్తుండేవి. ఐనా ఏం బతుకు? నా వాళ్ళంటూ ఎవరూ లేరు. అందరూ పోయారు. స్నేహితులు, తోడబుట్టిన వాళ్ళు, నా పిల్లలు........ ఒక్కళ్ళు కూడా లేరు. ఎక్కడో మునిమనమల పిల్లలున్నారు. కాని వాళ్ళంతగా పట్టించుకోరు.'

' అప్పటి రోజులకి ఇప్పటి రోజులకి తేడా ఏమన్నా వుందా? ఆ రోజులు బాగున్నాయా, ఇప్పటి రోజులు బాగున్నాయా? అప్పట్నించి ఇప్పటి దాకా మీకు ఏ రోజులు బాగున్నాయి?'

' 1950 నించి 1970 వరకు చాలా బాగుంది. గుప్తుల కాలం స్వర్ణయుగం అనేవారు. అది నేను చూడ లేదు. అప్పటికి దేశం అభివృద్ధి చెందలేదు. 1950 నించి చూసుకుంటే సినిమాల పరంగా కూడా ఎంతో బాగుంది. 1970 నించి 1990 వరకు కూడా ఫరవాలేదు. టి.వి.లో అనేక ఛానెళ్ళు ఎప్పుడైతే వచ్చాయో, క్రమేపి సమాజంలో అనేక రకాల దుర్మార్గాలు చోటు చేసుకున్నాయి. ఇది చాలదన్నట్లు సెల్ ఫోన్ల ప్రభావం వల్ల మరింత ఎక్కువయాయి. సినిమాల్లోను, టి.వి. సీరియల్సు లోను విపరీతమైన హింస ఎక్కువై పోయింది. కత్తులతో పొడవడాలు, తుపాకులతో కాల్చడాలు, విషం పెట్టి చంపడాలు, ఉరి వేసుకోవడాలు, నిద్రిస్తుంటే మొహం మీద దిండు పెట్టి నొక్కి చంపెయ్యడాలు..........ఇలా అనేక రకాలుగా భయంకరంగా, అతి జుగుప్సాకరంగా, పరమ నీచంగా సీరియల్సు, వార్తా ఛానెల్స్ లో దెబ్బలాటలతో కూడిన చర్చలు, ఉరి వేసుకుని చావడాలు, కొట్టి చంపెయ్యడాలు వంటి వార్తలు...........ఇక సినిమాల విషయానికొస్తే, నిండుగా కట్టుకునే అందమైన చీర సింగారాలు మానేసి, ఇతర దేశాల ఫేషన్ల మోజులో పడి, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గాలికొదిలేసి, పీలికల డ్రస్సులేయడం మొదలుపెట్టారు. సీరియల్సులో ఆడవాళ్ళే భయంకరమైన విలన్లుగా కనిపించసాగారు. వాళ్ళు చేసేది నటనే కావచ్చు. కాని చూసేవాళ్ళు నటనగా చూడరు. కథాపరంగా చూస్తారు. ఆ ప్రభావం సమాజం మీద పడి, సమాజంలో హింసాప్రవృత్తి పెరిగిపోతుంది. దీనిమీద అనేక చర్చలు జరిగినా, మీరు చూస్తున్నారు కాబట్టే మేం తీస్తున్నాం అంటారు. వాళ్ళు తీస్తుంటే చూడక చస్తారా? నీతులు చెప్పేదీ వాళ్ళే, అవినీతి, అక్రమాలు నేర్పేదీ వాళ్ళే. రామ, రామ! ప్రజల్లో కూడా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, మోసాలు, ఎదుటివాడిని చంపైనా సరే, బాగుపడాలనుకోవడం, అక్రమార్జన...........ఇలా అన్ని రకాలుగా దుర్మార్గాలు పెరిగిపోయాయి. రాజకీయనాయకులు, మంత్రులు, బాబాలు ఐతే చెప్పక్కర్లేదు. కోట్లకి కోట్లు సంపాదించారు. ఆ డబ్బుతో దేశాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి చెయ్యచ్చు. కాని చెయ్యలేదు. ఈ దేశపు ప్రజల వద్ద పన్నుల రూపంగాను, లంచాల వల్లను దోచుకున్న సొమ్ము ఇరవై అయిదు లక్షల కోట్ల రూపాయలు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్నారు. తరవాత ఒకళ్ళ మీద ఒకళ్ళు నిందారోపణలు, బురద జల్లుకోవడాలు, వాళ్ళు కోట్లు సంపాదించారని వీళ్ళు, వీళ్ళు అన్యాయంగా సంపాదించారని వాళ్ళు ఆరోపణలు చేసుకుంటూ రచ్చకెక్కారు. వాళ్ళమీద ప్రజలు కోర్టుల్లో కేసులు వేసారు. ఆ కేసులు చాలా ఏళ్ళు నడిచాయి. సి.బి.ఐ. ఎంక్వైరీల్లో మంత్రులందరూ దోషులుగా నిరూపించ బడ్డారు. అందరూ జైళ్ళలో మ్రగ్గారు. జైళ్ళన్నీ రాజకీయ నాయకులతో కిక్కిరిసి పోయాయి. వాళ్ళకి కఠిన శిక్షలు విధించారు. దేముడి పేరు చెప్పి భక్తుల దగ్గర పాదపూజల పేరుతోనో, ఇంకో రకంగానో లక్షలకి లక్షలు వసూలు చేసి కోట్లకి పడగలెత్తిన బాబాల ఆటలూ కట్టడి చేసారు. ప్రజలు వాళ్ళని నమ్మడం మానేసారు. రాను రాను వాగ్దానాల పేరుతో ఓట్లు అడుక్కునే నాయకులకు ప్రజలు ఓట్లు వెయ్యడం మానేసారు. ప్రజల్ని కాపాడి దేశాన్ని పరిపాలించే మంచి నాయకులు కరువయ్యారు.

ఎలక్ట్రానిక్ పరంగా ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. అందుకే దేశం రోబోల హస్తగతమై, రోబోల ప్రభుత్వం వచ్చింది. రోబోల ధర్మమా అని అవినీతి, అక్రమార్జన, మోసాలకి తెర పడింది. అదివరకు వైద్యం సరిగా చేయక అనేకమంది రోగులు మరణించేవారు. ఇప్పుడు ఆపరేషన్లు రోబోలే చేస్తున్నాయి.

దేశాన్ని దోచి స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని కోర్టు ఆదేశాల మేరకు సి.బి.ఐ.వారు పేద ప్రజలకి పంచారు. మోసాలు, అక్రమాలు జరగకుండా కట్టడి చేసారు. మంత్రుల వద్ద, బాబాల వద్ద మూలుగుతున్న కోట్లాది రూపాయలు సి.బి.ఐ.వాళ్ళు దేశాభివృద్ధికి, రోడ్లు వెయ్యడానికి, ఇంకా ఎన్నో ఆధునిక సౌకర్యాలకి

వినియోగించారు. మొక్కలు, చెట్లు నాటారు. పరిశుభ్రమైన మంచినీటి వసతి, విద్య, వైద్యం అన్నీ సక్రమంగా ఏర్పాటు చేసారు. ఏక్సిడెంట్లు జరగకుండా ట్రాఫిక్ కంట్రోలు చేసారు. ఎక్కడా మురికివాడలు, మురికి, చెత్తకుప్పలు లేకుండా దేశాన్ని హరితదేశంగా మార్చారు. అందుకే ఇప్పుడెవరూ ఇతర దేశాలలో స్థిరపడటల్లేదు. అందరూ భారతదేశంలోనే నివసిస్తున్నారు. అందరికీ అన్ని రకల సౌఖ్యాలు అందుతున్నాయి. నేడు ప్రపంచ దేశాలన్నిటిలో భారతదేశం అగ్రగామిగా నిలిచింది.

అందుకే ఇప్పుడు అందరూ సమానం. పేదప్రజలంటూ ఎవరూ లేరు. ఇళ్ళలో పనిచేసే పనివాళ్ళూ లేరు. మరీ చేసుకోలేకపోతే బాగా డబ్బున్నవాళ్ళు రోబోలని పనిమనుషులుగా పెట్టుకుంటున్నారు. సాధారణంగా హ్యూమనాయిడ్స్ నే పెట్టుకుంటారు. హ్యూమనాయిడ్స్ అంటే ఆడరోబోలు.

అన్నట్లు ఇప్పటి రోజుల్లో మగవాళ్ళకి పెళ్ళిళ్ళు అవడం చాలా కష్టంగా వుంది. ఎందుకంటే ఆడవాళ్ళ జనాభా బాగా తగ్గిపోయింది. ఒకప్పుడు మొదట ఆడపిల్ల పుడితే ఇంటికి లక్ష్మీప్రదం అనేవారు. రానురాను ఆడపిల్లల పరిస్థితి దారుణంగా తయారయింది. ఆడపిల్ల పుట్టిందని తల్లులు నిర్దయగా చంపేయడాలు, రౌడీ మృగరాయుళ్ళు కాలేజి అమ్మాయిలపై యాసిడ్లు పోయడం, గొడ్డళ్ళతో నరకడం, అత్తవారిళ్ళలో ఇంకా అదనపు కట్నం కోసం కోడళ్ళని బాధలు పెట్టి చంపడాలు.......ఇలా అనేక రకాలుగా హత్యలకి గురి కావడంతో స్త్రీల జనాభా బాగా తగ్గిపోయింది.

అందుకే ఇప్పుడు ఎక్కడన్నా స్త్రీలు కనిపిస్తే అమిత మర్యాదలు చేస్తారు. వాళ్ళని దేవతల్లా చూస్తారు. ఎలా ఐనా ఆడపిల్లలు లేని ఇల్లు దీపం పెట్టని ఇంటిలా, బొట్టు పెట్టుకోని మొహంలా వుంటుంది.

అందుకే ఇప్పటివాళ్ళు ఉప్పులేని పప్పులా సారం లేకుండా నిస్సారంగా జీవితాలు గడుపుతున్నారు. ఈ ఎలక్ట్రానిక్ యుగంలో జీవితంలో వసంతం లేదు. జీవం లేని బతుకులు. ఎక్కడన్నా ఆడపిల్ల పుడితే వాళ్ళకి కోటి రూపాయలు ఇస్తారు.'

' హనుమంతరావుగారూ! మాకు చాలా విషయాలు మీనుంచి తెలుసుకోవాలని వుంది. అప్పుడు ధరలు ఎలా వుండేవి, ఇప్పుడు ఎలా వుంటున్నాయి?'

' ధరలనేవి ఎప్పుడూ పెరుగుతూనే వుంటాయి కాని తరగవు. వాటికి స్థిరత్వం వుండదు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా ధరలు పెంచేసేవారు. ప్రతిపక్ష పార్టీవారు ధరలు పెరిగాయని, అన్యాయాలు జరిగాయని గొడవ చేసేవారు. కాని వాళ్ళు అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గించవచ్చుగా? వాళ్ళూ పెంచేసేవారు. అలాగే అవినీతి, అక్రమాలు కూడా పెరిగిపోయేవి. వాటిని అరికట్టే ప్రయత్నాలు ఏ ఒక్కరూ చేసేవారు కాదు.'

' 1950 నించీ చూసుకుంటే ధరలు రాను రాను పెరిగిపోయాయి. ఎంత పాతరోజుల్నించి చూసుకున్నా అప్పటి రాబడికి తగ్గట్టు ధరలు ఎక్కువగానే అనిపిస్తాయి సామాన్య కుటుంబీకుడికి. పూర్వం నేను పుట్టక ముందర వెండి రూపాయలుండేవట! మా అమ్మమ్మ చెప్పేది. ఒకప్పుడు బంగారం ధర పద్ధెనిమిది రూపాయలే. తరవాత ఏభయి....తొంభయి......వంద..........రెండు వందలు......ఐదు వందలు.......వెయ్యి.........ఐదు వేలు..........పదివేలు..........పన్నెండు వేలు......పంధొమ్మిది వేలు.......ఇరవై వేలు....ఇరవై ఎనిమిది వేలు.......ఇలా పెరుగుతూ వచ్చి ఇప్పుడు పది గ్రాములు రెండు లక్షలకి చేరింది. ఇడ్లీ..........ఒకప్పుడు రూపాయికి ఇరవై ఇడ్డెన్లు వచ్చేవి. అవీ పెరుగుతూ రెండూ ఇరవై నాలుగు రూపాయలై, ఇప్పుడు రెండు ఇడ్లీలు పదివేల రూపాయలు అయింది!

' ఇహ, ఆకు కూరలు!  ఒకప్పుడు కట్టల్లెక్కన ఇచ్చేవారు.  ఇప్పుడు ఆకుల్లెక్కన ఇస్తున్నారు.  తోటకూర ఒక్కొక్క ఆకు ముప్ఫయి రూపాయలు!  ఎండు మిర్చి ఒక్కొక్కటి ఏభయి రూపాయలు!

ఇలా అన్ని రేట్లూ చాలా చాలా రెట్లు పెరిగిపోయాయి.  ఒకప్పుడు నా చిన్నతనంలో అణాలు, బేడలు, కాణీలు వుండేవి.  తరవాత్తరవాత అవి తీసేసారు.  ఇప్పుడైతే ఎక్కువ వెయ్యి నోట్లే.  పది, ఇరవై నోట్లుంటాయి.  వంద నోట్లు లేవు.  ఇతర దేశాల్లో లాగ ప్లాస్టిక్ కరెన్సీ వచ్చిందిప్పుడు.  ఇప్పుడు ప్రజల దగ్గర చాలా డబ్బుంది.  అందుకని ధరలు పెరిగినా ప్రజలు వాళ్ళ అవసరాలకి తగినట్టు కొంటూనే వుంటారు.  ధరలు పెరుగుతూనే వుంటాయి.  అవి ఎప్పటికీ తగ్గడం అంటూ వుండదు.  అప్పుడు అనేక టి.వి.ఛానెల్స్ లో ఎప్పుడూ వంటల కార్యక్రమాలు వస్తుండేవి.  ఇప్పుడు కొత్త కొత్త పేర్లతో మీ ' సమీర ' ఛానెల్ లా అనేక ఛానెళ్ళు వచ్చాయి.  అప్పుడు ఇళ్ళకొచ్చి వీళ్ళ చేత వంటలుచేయించేవారు.  ఇప్పుడు కొన్ని ఛానెళ్ళవాళ్ళు, వాళ్ళే ఇళ్ళకి పంపి వాళ్ళ చేతే వంటలు చేయించి నేర్పుతున్నారు.  చేసుకోలేని వాళ్ళకి ఈ విధానం చాలా ఉపయోగంగా వుంది.'

' చాలా సంతోషమండీ హనుమంతరావుగారూ!  చివరిగా మా ' సమీర ' ఛానెల్ ప్రేక్షకులకు మీరేమన్నా సందేశం ఇస్తారా?'

' మనం ఎప్పుడు పడితే అప్పుడు, ఏది పడితే అది అనవసరంగా తినేస్తూ వుండడం ఎంతో తేలిక.  తినకుండా మనసుని, నోటిని అదుపు చేసుకోవడం చాలా చాలా కష్టం.  అలా క్రమం పాటించక తింటుండడం వల్ల, తీరా తిన్నాక జీర్ణం కాక, ఎందుకు తిన్నాంరా భగవంతుడా అనుకునే పరిస్థితి రాకూడదు.  మళ్ళీ కొంచెం ఆకలి వెయ్యగానే అంతకు ముందర తిన్నందుకు, ఎందుకు తిన్నాంరా భగవంతుడా అనుకున్నది మర్చిపోయి, మళ్ళీ తినెయ్యడం, మళ్ళీ బాధ పడడం, రేపట్నించీ ఏమైనా సరే, ఏం తినకుండా కంట్రోల్ చేసుకోవాలి, వీలైతే ఉపవాసం వుండాలి అనుకోవడం, మళ్ళీ ఆ అనుకున్నది పక్కన పెట్టి, రేపట్నించి చూద్దాంలే అని మళ్ళీ తినెయ్యడం, ఇష్టమైనది కనిపిస్తే మళ్ళీ లాగించెయ్యడం, మళ్ళీ బాధ పడడం, మళ్ళీ రేపట్నించీ తినకుండా వుందాం అనుకోవడం, ఇల్లా ప్రతిరోజు 'రేపట్నించీ' ల సంఖ్య పెరిగిందే కాని, తిండి తినడంలో మాత్రం మార్పు రాలేదు సరికదా, ఎలాగూ రేపటినించీ డైటింగ్ చేద్దామనుకుంటున్నాం కదా అనుకుని మరింత ఎక్కువ తినడం రోజువారీ దినచర్యగా మారిపోతుంది.  ఈలోగా శరీర బరువు అధికంగా పెరిగిపోతూ, ఆరోగ్యం దెబ్బ తింటుంది.  చివరకు మందులు వేసుకున్నా పని చెయ్యని పరిస్థితి వస్తుంది.........సాధారణంగా బరువు తగ్గాలనుకునేవారు, ఇలాంటి క్రమబద్ధత లేని అలవాట్లతో సతమతమవుతూ, మనసుని అదుపులో పెట్టుకోలేక, ఒక పక్క అనుకున్నది పట్టుదలగా సాధించలేక పోయామే అన్న దిగులుతో అనారోగ్యం కొనితెచ్చుకుని, మందులకి, వైద్యులకి చాలా డబ్బు వృధాగా ఖర్చు పెడుతున్నారు.

అందుకే తిండి విషయంలో కొన్ని పద్ధతులు పాటించి తీరాలి.  తినాలన్న ధ్యాస తగ్గించుకోవాలి.  ముఖ్యంగా జంక్ ఫుడ్స్ జోలికి పోకూడదు.  తాజా కూరగాయ ముక్కలు, వాటి రసాలు, పళ్ళు తీసుకోవాలి.  ఒక పూట తక్కువగా భోజనం చెయ్యాలి.  సాయంత్రం రెండు పుల్కావులు తిని మజ్జిగ తాగాలి.  నీళ్ళు కూడా ఎక్కువగా తాగుతుండాలి.  వ్యాయామం తప్పనిసరిగా చెయ్యాలి.  ఉదయం నడక చాలా మంచిది.  ఒక్కోసారి ఎక్కువ కేలరీలున్న ఆహారం తీసుకున్నా, తరవాత తగ్గించుకుని, బేలెన్స్ డ్ డైట్, అంటే సమతుల ఆహారం తీసుకోవాలి.  క్రమశిక్షణ చాలా ముఖ్యం.  అది వుంటేనే మన జీవితం క్రమబద్ధంగా ముందుకు సాగుతుంది.  మనసు కూడా ప్రశాంతంగా వుంచుకోవాలి.  మనసుని ఎప్పుడూ మన అధీనంలో వుంచుకుంటే, మన మీద మనకి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.  ఆత్మవిశ్వాసం వుంటే అన్ని విజయాలూ మనవే.'

' మా ' సమీర ' ఛానెల్ ప్రేక్షకులకి ఎన్నో విషయాలు చెప్పినందుకు మీకు కృతజ్ఞతలు. రెండు టీనేజ్ లు దాటిన మిమ్మల్ని ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూ చేసినందుకు మా సమీరా ఛానెల్ కి చాలా సంతోషంగా వుంది.'

' ధన్యవాదాలమ్మా. ఈ ఇంటర్వ్యూ చేసి ఎన్నో విషయాలు నా చేత చెప్పించిన ' సమీర ' ఛానెల్ వారికి నమస్కారాలు.'

*********************************

వారం రోజుల తర్వాత..................

' హనుమంతరావూ! హనుమంతూ! వారం రోజుల క్రితం నువ్వు ' సమీర ' ఛానెల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూ చూసాను. చాలా బాగుంది. ఆ ' సమీర ' ఛానెల్ వాళ్లకి ఫోన్ చేసి నీ అడ్రస్ తీసుకుని నీకోసం వెతుక్కుంటూ వచ్చాను. అదిగో..........ఆ మొహం మీద నుదుటనున్న పుట్టుమచ్చ చూసి గుర్తు పట్టాను.'

' ఇంతకీ ఎవరు మీరు?'

' ఎవరు మీరంటావేమిటి? గుర్తు పట్టలా? నేనూ.........కృష్ణవేణిని. మనిద్దరం కాలేజిలో డిగ్రీ వరకు చదువుకున్నాం కదా! తరవాత ప్రేమించుకున్నాం. నీకన్నా ఒక్క రోజు పెద్ద దాన్నని మీ పెద్దవాళ్ళూ, మా పెద్దవాళ్ళూ మన పెళ్ళికి ఒప్పుకోలేదు. ఐతే మనం పచ్చికూర ముక్కల సలాడ్లు, ఆకులు, అలములు, పళ్ళముక్కలు తింటూ, నూనె, ఉప్పు, పంచదార తినకుండా మన శరీరాగ్యోన్ని కాపాడుకుంటున్నాం అన్న మాట! నీ కుటుంబం మొత్తానికి నువ్వూ, నా కుటుంబం మొత్తానికి నేనూ మిగిలాం. ఇప్పుడు నీకూ నీ వారు లేరు, నాకూ నా వారు లేరు. అందుకే ఇప్పటికైనా నువ్వు, నేను పెళ్ళి చేసుకుని కలకాలం హాయిగా బతుకుదాం.'

అలా రెండువందల ఏళ్ళ వయసులో వాళ్ళిద్దరికీ పెళ్లయింది. వాళ్ళని ఆశీర్వదించి అక్షింతలు వేయడానికి వాళ్ళకి పెద్దలు ఎవరూ లేరు!

అందుకే ఈ తరంలోని మనందరం వాళ్ళకి ' హేపీ మేరీడ్ లైఫ్ ' చెబుదాం.

టి.వి.ఛానెల్ లో మంతెన సత్యనారాయణ రాజుగారి వంటల కార్యక్రమం వస్తోంది. పెనం మీద మీగడ రాసి, ఖర్జూరం వేసి, శనగపప్పు పూర్ణంతో బూరెలు చేసారు. ఉప్పు, చింతపండు లేకుండా మిరప్పళ్ళ పచ్చడి చేసారు.

మరో ఛానెల్ లో నాలుగు వందల సంవత్సరాలు బ్రతుకుతానన్న బాబా రామ్ దేవ్ యోగాసనాలు చెబుతున్నారు.

ఆ సాయంత్రం కృష్ణవేణి అవే చేద్దామని అనుకుని, మళ్ళీ ఉప్పు లేని తిండి ఎన్నాళ్ళు తినాలి అనుకుంటూ ఉప్పు, కారం దట్టంగా దట్టించి, నూనెలో గారెలు డీప్ ఫ్రై చేసింది. కాని ఉప్పు, కారాలు తినే అలవాటు తప్పిపోవడం వలన ఇద్దరూ అవి తినలేక పోయారు. చివరకు పచ్చికూర ముక్కలు, పళ్ళముక్కలు తిని కడుపులు నింపుకున్నారు.

దూరదర్శన్ సప్తగిరి ఛానెల్ లో ' ఆనందోబ్రహ్మ ' వస్తోంది. అది చూస్తూ రెండు టీనేజ్ లు దాటి చిరాయువులైన కృష్ణవేణి, హనుమంతరావు హాయిగా నవ్వేసుకుంటున్నారు.

❖❖❖❖❖

# శ్రీ తెలుగు వ్యాకరణం పుట్టుక

శ్రీ శనగవరపు ఉమామహేశ్, మెల్బర్న్

వాక్ శక్తి కేవలము మానవులకు లభించిన వరము. ఇతర ప్రాణులకు లేని ఈ శక్తి తో మానవుడు తమ వైఖరిని సుస్పష్టముగా వ్యక్త పరచగలడు. మానవులందరూ సజాతీయులైనప్పటికీ, వారి వారి భౌగోళిక ప్రాంతములననుసరించి అనేక భాషల శబ్ద రాశి ఏర్పడినవి. వైదిక సంస్కృత/ గీర్వాణ భాష ప్రపంచములోని అన్ని వ్యాకరణము కల భాషల కన్నా అతి ప్రాచీనమైనది. శృతి పరంపరగా అనేక తరాలనుండి కొన సాగుతున్న వేదవిద్యకు శబ్ద శుద్ధి చాల ఆవశ్యకమైనది. దీన్ని ఆధారం చేసుకుని అర్థము ఉన్నది.

వైదికమైన శ్రుతి విద్యను, యజ్ఞ సంస్కృతిని నిలపటానికి వేదాంగములు ఏర్పడ్డాయి.

ఈ వేదాంగములు ఆరు:

1. జ్యోతిషము
2. కల్పము
3.ఛందస్సు
4. శిక్షా
5. వ్యాకరణము
6. నిరుక్తము

మొదటి రెండూ (జ్యోతిషము, కల్పము) ఈ నాటి ఆధునిక విజ్ఞానమున వాడబడే గణితమును కలిగి ఉన్నవి. ఛందస్సు, శిక్షా , వ్యాకరణము, నిరుక్తము అనెడి నాలుగు కేవలము శబ్ద శుద్ధి మరియు శబ్ద అర్థముకొరకు ఉద్దేశింపబడినవి.

**నిరుక్తము** అతి ప్రాచీనమై నేటి 'Etymology' కి మూలమైనది.

**శిక్ష** ప్రతి అక్షరాన్ని ఎలా పలకాలో చెపుతుంది , ఇది నేటి 'phonetics' కి మూలం.

**ఛందస్సు** మంత్ర రూపమైన వేద విద్య కూర్పును అర్థము చేసుకొనుటకు ఉపయోగపడుతుంది.

**వ్యాకరణము** పద నిర్మాణాన్ని, అర్థాన్ని నిలపడానికి ఉద్దేశించినది.

ఈ వేద భాషకు చెందిన ప్రాచీనమైన క్రింది నవ (తొమ్మిది) వ్యాకరణములలో ఎనిమిది ఇప్పుడు అదృష్టములు.

**ఐంద్రం చాంద్రం కాశకృత్స్నం కౌమారం శాకటాయనం ।**
**సారస్వతం చాపిశలం శాకల్యం పాణినీయకం ॥**

వీటిలో ఇపుడు కేవలము పాణిని వ్యాకరణము మాత్రము లబ్దము. నేటి కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ లకు మించిన పాణిని వ్యాకరణమును చూసి పాశ్చాత్యులు ఇప్పటికీ అబ్బురపడుతున్నారు.

నవ (తొమ్మిది) వ్యాకరణములు కాక శ్రీ పాణిని తన వ్యాకరణ గ్రంథములో అనేక ప్రాచీన వ్యాకరణాచార్యులను పేర్కొన్నారు. వారు ఆపిశలి, కాశ్యపుడు , గార్గుడు , గాలవుడు , చాక్ర వర్మణుడు , భారద్వాజుడు, శాకటాయనుడు , శాకల్యుడు , సేనకుడు ,స్ఫోటాయనుడు .

అనేక వైదిక ప్రతిశాఖ్య గ్రంథాల నుండి పాణిని ముందు 59 మంది వైయ్యాకరణులను చెప్పడం జరిగింది. వీరి గ్రంథాలు అలభ్యములు మరియు నేర్చిన వారు ఇపుడు లేరు .

తమిళ భాష నిర్మాణమునకు అగస్త్యులు వాడినది 'ఐన్ద్ర వ్యాకరణము '.తెలుగు భాషకు వాడినది 'పాణినీయము ' . శ్రీ నన్నయ క్రీ .శ 1020 ప్రాంతములో పాణిని సంస్కృత వ్యాకరణము ఆధారము చేసుకొని, తెలుగు వ్యాకరణమును "ఆంధ్ర శబ్ద చింతామణి " అనే గ్రంథము రూపములో అందించారు. క్రీ .శ 1800 వరకు ఈ వ్యాకరణ సూత్రాల ఆధారముగా అనేక ప్రముఖ తెనుగు కవులు రచన చేసారు. ఆ తర్వాత మరింత సులభముగా ఈ నన్నయ వ్యాకరణము ప్రజలకు అర్థమవుటకు 'శ్రీ పరవస్తు చిన్నయ సూరి ' (1807–1861) వారు 'బాల వ్యాకరణాన్ని' వ్రాసారు. తెలుగు సూత్రాల రూపంలో పొందు పరచబడిన ఈ గ్రంథము తెలుగు వ్యాకరణానికి ఈనాటి మార్గ దర్శి.

తెలుగు భాషనిర్మాణానికి గీర్వాణాన్ని వాడి చాల అందమైన భాషగా తయారవటానికి కారణము క్రింది ప్రాచీనతమమైన ఆంధ్ర చరిత్ర :

1. ఋగ్వేదములో ఆంధ్ర శబ్దము ఒక తెగకు వాడబడినది
2. మహా భారత కాలములో ఆంధ్రులు రాజరికం చేసేవారు . మల్ల విద్యా విశారదులైన చాణూర ముష్టికులు ఆంధ్రులు. ఇది కలియుగ ఆరంభము అనగా 5116 పూర్వపు మాట.
3. మౌర్య యుగములో మెగస్తనీస్ వ్రాతల బట్టి ఆంధ్రులు పరాక్రమవంతులైన రాజులు
4. శాత వాహనులు (200BC -200 AD )
5. ఆ తర్వాత 625 AD వరకు వరుసగా ఇక్ష్వాకులు , పల్లవులు , బృహత్పలాయనులు , ఆనంద గోత్రీకులు , శాలంకాయనులు , విష్ణు కుండినులు పాలించారు.
6. తూర్పు చాళుక్యులు 625 నుండి 1118 వరకు పాలించారు. (రాజ రాజ నరేంద్రుడు వీరి వంశము వాడు )
7. కాకతీయులు (1000-1323 AD ) మరియు వెలనాటి చోడులు 1206 AD వరకు
8. రెడ్డి రాజులు
9. విజయనగర సామ్రాజ్యము (1565 AD వరకు )

పై అందరూ వైదిక సంస్కృతిని సంస్కృతము , తెలుగు భాషల ను పోషించిన వారు. అందు వలన పద్యము, అవధానము వంటి వైదిక కళలు ఆంధ్రులకి సొంతమైనవి. ఆ తర్వాతి కాలంలో క్రింది పాలనల్లో భాష క్రమముగా కాస్తంత తగ్గుముఖం పట్టినా కొందరు సంస్థానాధీశుల చలువ వల్ల పూర్తిగా కనుమరుగవలేదు.

10. గోల్కొండ నవాబుల కాలంలో చిన్న ఆంధ్ర సంస్థానాలు (1565 AD  నుంచి 1800 AD వరకు )

11. బ్రిటిషు సర్కారు కాలంలో చిన్న ఆంధ్ర సంస్థానాలు (1800 AD నుంచి 1947 AD వరకు )

ఆపైన స్వతంత్ర భారత నాయకుల, ప్రజలకు అవగాహనలేమి  వల్ల పెద్ద పోషణ లేదు . అందువల్ల భాషమ తల్లి  మంచమెక్కింది.  కనీసం మన వంతు మనం మన భాష వ్యాకరణ నిర్మాణాన్ని ఆకళింపు చేసుకొంటే బాగుటుందని భావిస్తూ  నేను క్రమ పద్ధతిలో వ్యాకరణాంశాలు వ్రాసి మీకు పంపుతాను.

❖❖❖❖❖



చేతవెన్న ముద్ద----చెంగల్వ పూదండ

బంగారు మొలతాడు----పట్టుదట్టి

సందిట తాయెత్తులు----సిరిమువ్వ గజ్జెలు

చిన్ని కృష్ణా నిన్ను చేరి కొలుతు!!!



శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు



❖❖❖❖❖

# "అమెరి"కోర్టులూ-కారాగారాలూ"

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్,టెక్సస్

ఈ మధ్య తెలుగు టీవీలో వార్తలు చూస్తున్నప్పుడల్లా నాకు అమెరికోర్టులూ, నేను కారాగారాలకి వెళ్ళబోయి తప్పించుకున్న క్షణాలూ తెగ గుర్తుకొస్తున్నాయి. అబ్బే, లేదు..నేను ఏ సెనేటర్ కీ లంచం ఇవ్వడానికి వెళ్ల లేదు. ఒక వేళ వెళ్ళినా నా స్తోమత కి నేను ఇవ్వ గలిగిన డాలర్ నైన్టీ నైన్ సెంట్లూ వారి కుక్క పిల్ల కి ఒక పూట పులిహోరా, దద్దోజనానికి కూడా పనికి రాదు. ఆ మాత్రం దానికి అంత కష్ట పడి, వీడియోలో దొరికి పోయి జైలుకి వెళ్ళడం ఎందుకూ? పైగా ఈ వెధవ అమెరికాలో కోర్టుకి వెళ్ళాలంటే ఇండియా లో లాగా హాయిగా నిక్కరేసుకుని, చొక్కా చింపేసుకుని, జడ్జీ గారికి దయ కలగడానికి పెరుమాళ్ళు లాగా అత్యంత దీనంగా మొహం పెట్టకూడదు. నలభై మందిని కాల్చి చంపిన కిరాతకుడైనా, ఉతికి, ఇస్త్రీ చేసిన మూడు భాగాల ఫుల్ సూటు వేసుకుని, టై కట్టుకుని చేతులకీ, కాళ్ళకీ బేడీలు కూచిపూడి నాట్యం లాగా "కాలి గజ్జియలు ఘణ ఘణ" మనగా, దర్జాగా కోర్టు ప్రవేశం చెయ్యాలి. మరి నా దగ్గర అల్లా ఉద్దీన్ మార్కు గళ్ళ లుంగీలు, వాల్ మార్ట్ వారి సేల్ లో పది డాలర్లకి మూడు చొక్కాల బాపతే కానీ లేవు కాబట్టి ఏ అమెరికా జాతీయ సంఘం తెలుగు నాయకుల దగ్గరో "అమెరికోతులు"... సారీ.."అమెరికోటులు"...బతిమాలి అద్దెకు తెచ్చుకోవాలి. ఎందుకంటే జైలు వార్తలలో ఈ మధ్యన తెలుగు టీవీల నిండా వస్తున్న అమెరికా జాతర్ల వార్తలలో ఇలాంటి సూటూ, బూటూ నాయకులు తెలుగు సంస్కృతిని ఇంగ్లీషులో భలేగా పోషిస్తున్నారు. అంతే కాదు అమెరికాలో  కోర్టుకి వెళ్ళేటప్పుడు ఇండియాలో లాగా చుట్టూ వందల మంది తోసుకుంటూ, ఎవడు పోలీసో, ఎవడు వీరాభిమానో, అసలు జడ్జీ గారు ఎక్కడున్నాడో తెలియకుండా, ఎంతో సరదాగా  రంగ ప్రవేశం చెయ్యడం కుదరదు.  అంతా వెధవ సీరియస్ గా కొంప మునిగిపోయినట్టు కోర్టు వాతావరణం నిశ్శబ్దంగా, భయం, భయంగా ఉండి చస్తుంది. పైగా మగా, ఆడా పోలీసులు కూడా నిటారుగా నిల్చుని హిట్లర్ బాబుల్లా ఉండి, చూడగానే మనకి పంట్లాం తడిసిపోయిన ఫీలింగ్ వచ్చేస్తుంది. అదే మన ఇండియా లో అయితే శుభ్రంగా అప్పుడే కడుపు నిండా పెరుగూ అన్నం తిని, పెద్ద పెద్ద బొజ్జలతో ఆయాస పడుతూ "ఇదెక్కడి గొడవరా బాబోయ్ " అనుకుంటూనూ, ఆడ పోలీసులైతే అప్పుడే అత్తారింటికి వచ్చినట్టు ఎటు తిరిగితే ఏమౌతుందో అని ఖైదీ కేసి బిత్తర చూపులు చూస్తూ విధులు నిర్వహిస్తారు. అదే ఖైదీ ఏ సల్మాన్ ఖాన్ లాంటి వాడో అయితే అందరూ సెల్ ఫోన్ లో సెల్ఫీలు తీసుకోడంలోనే టైమంతా గడిచిపోతుంది. కానీ ఇండియా కోర్టులలో ఉన్న అతి పెద్ద సౌకర్యం ఏమిటంటే అటు, ఇటు వేపునా ఎడా, పెడా అబద్ధాలాడే వాళ్లందరూ..అంటే ప్లీడర్లన మాట...పొడవాటి నల్ల కోట్లు వేసుకుంటారు. అంచేత ఈజీగా వాళ్ళని గుర్తుపట్టెయ్య వచ్చును. ఈ  మధ్య కొత్తగా వచ్చిన ట్రెండ్ ప్రకారం రాజకీయం కేసు అయితే ఏ పార్టీ ప్లీడరు ఆ పార్టీ రంగు కండువా కూడా ఆ కోటు మీద వేసేసుకుంటున్నారు. దాంతో వాది తాలూకు లాయర్లందరూ ఆ రంగు కండువాలతో ముద్దాయికి ఒక వేపు బల్ల దగ్గరా, ప్రతివాది తాలూకు వాళ్ళు మరో రంగు కండువా తో మరో వేపూ కూచుని జడ్జీ గారి పని సునాయాసం చేస్తున్నారు. ఇక జడ్జీ గారు కూడా పార్టీ రంగు కండువా వేసుకుని న్యాయ పీఠం మీద ఆశీనులై నిర్మొహమాటంగా తీర్పులు ఇచ్చే రోజులు ఎంతో దూరంలో లేవు. అదే అమెరికాలో అయితే లీడర్లకి రంగు కండువాలు లేవు, ప్లీడర్లకి నల్ల గౌన్లూ లేవు. అసలు ఎవడు ప్లీడరో, ఎవడు  ఖైదీ యో గుర్తుపట్టాలంటే చేతులకి బేడీలు ఉన్నాయా , లేదా అని మాత్రమే చూడాలి.  జడ్జీలు బెంచ్ మీద ఉన్నప్పుడు నల్ల గౌన్ వేసుకుంటారు కానీ, దిగిపోగానే చెడ్డీలోకి మారిపోయి మనలో కలిసిపోతారు...కొండొకచో మనతో హాయిగా మందు కూడా కొడతారు..కానీ జడ్జీగా గౌన్ వేసుకోగానే పెద్ద పులే! మందు మందే....బామ్మర్ది బామ్మరిదే, కోర్టు కోర్టే ! దటీజ్ అమెరికా!

చెప్పొద్దూ, మా తాత గారు, మా నాన్న గారు, మా చిన్నన్నయ్య, బంధువుల్లో ఇంకా చాలా మంది సివిల్ కేసులు చేసే లాయర్లే కాబట్టి కోర్టు కెళ్ళడం మా వంశంలో అలవాటే కానీ , జైలు కెళ్ళడం బొత్తిగా అలవాటు లేదు. నా చిన్నప్పుడు ఒక సారి కేవలం ఎలా ఉంటుందో చూద్దాం అనే కుతూహలం తో నేను మొట్ట మొదటి సారి మా చిన్నన్నయ్య తో మా కాకినాడ లో ఓ సారి సరదాగా కోర్టుకి వెళ్లాను. యధా ప్రకారం ఎక్కడ చూసినా జనమే. అదేదో ఆస్తి తగాదా కేసుట. జడ్జీ గారు ఆసీనులవగానే, అందరూ లేచి నుంచుని, ఆయన భారీగా చతికిల పడగానే అందరూ "అమ్మయ్య" అని నిట్టూర్చి వాళ్ళు కూడా సామూహిక చతికిల పడే కార్యక్రమాన్ని అమలుపరిచారు. వెంటనే జడ్జీ గారు ఒక వేపు ప్లీడర్ కేసి చూసి "ఈ కేసులో పాతికేళ్ళ క్రితం రాసుకున్న దస్తా వేజు కాగితాలు ఈ రోజు తెస్తామన్నారు కదా కిందటి సారి. తెచ్చారా?" అని అడిగారు. "యస్ యువరానర్" అని ఆ ప్లీడర్ గారి హర్రీ , బుర్రీగా లేచి, తమాషాగా ఉండే తన కాగితాల కట్ట లోంచి ఓ నాలుగు పేజీల దస్తా వేజు తీసి కోర్టు గుమాస్తా ద్వారా జడ్జీ గారికి అందజేశాడు. జడ్జీ గారు అది చూసి, ఓ సారి అటు, ఇటూ తిరగేసి "ఇది ఎన్ని సంవత్సరాల క్రితం వ్రాసుకున్న దస్తావేజో మళ్ళీ చెప్పండి" అని ఆ ప్లీడర్ ని అడిగారు. "అదాండి, మోర్ దేన్ ట్వెంటీ ఫైవ్ యియర్స్, ఆయ్య" . అని నసిగారు పేరు మోసిన ఆ సీనియర్ లాయర్ గారు. అప్పుడు శ్రీ జడ్జీ గారు "సరే కానివ్వండి. నాలుగు మడతలైనా పెట్టి ఉంటే బావుండేది. మరీ కొత్తగా ఉంది ఈ దస్తావేజు. ఏం చేస్తాం. మేమే కాస్త నలిపేసి ఎక్జిబిట్ గా స్వీకరిస్తాం" అన్నారు చిరు మందహాసంతో. కోర్టులో అందరూ నవ్వుతుండగా "ఐ అబ్జెక్ట్ " అనే అవతలి ప్లీడర్ గారి మాటలు ఎవరూ పట్టించుకో లేదు. కానీ జడ్జీ గారు ఆయన కేసి తిరిగి "పరవా లేదు. మీకు కూడా అలాంటి అవకాశం ఇస్తాను" అని వాయిదా ప్రకటించారు. ఇదీ నా ఇండియాలో నా ఏకైక ప్రత్యక్ష కోర్టు ప్రహసనం.

ఇక అమెరికాకి వస్తే నేను మొట్టమొదటి సారి బుద్ధి తక్కువ అయి అసలు అమెరికా పద్ధతుల మీద బొత్తిగా అవగాహన లేకుండా కోర్టుకి వెళ్ళాను. అసలేం జరిగిదంటే, సుమారు నలభై ఏళ్ల క్రితం నేనూ, అనిల్ కుమారూ, ఇంకొందరూ మా హ్యూస్టన్ లో మొట్టమొదటి నాటకం వెయ్యడానికి ఓ శుభ శనివారం రాత్రి ఒంటి గంట దాకా రిహార్సల్స్ చేశాం. ఆ నాటకం "బామ్మాయణం" రాసింది నేనే కాబట్టి అందులో బామ్మ వేషం కూడా నేనే వెయ్యవలసి వచ్చింది. అంచేత పదేళ్ళ క్రితం అప్పుడెప్పుడో తిరుపతిలో గుండు కొట్టించుకున్నప్పుడు నా అనుమతి లేకుండానే ఆ ఆస్థాన నాయీ బ్రాహ్మణుల వారు నా మీసాలు తీసేసిన తరువాత అమెరికాలో ఈ డ్రామా ధర్మమా అని మళ్ళీ మీసాలు తీసెయ్య వలసి వచ్చింది. ఆ రోజు డ్రెస్ రిహార్సల్ కాబట్టి నేను వేస్తున్న బామ్మ వేషంలో తెల్ల చీర, ముసుగు వేసుకుని, మళ్ళీ పేంటు, చొక్కాలోకి మారడం ఎందుకులే , ఈ అర్ధరాత్రి మన అందచందాలు ఎవరు చూసి చస్తారు అని అప్పటికి క్వీన్ విక్టోరియా ఎవరో కూడా తెలియని బ్రహ్మచారిని కాబట్టి అలాగే కారు డ్రైవ్ చేసుకుంటూ నా ఎపార్ట్మెంట్ కి బయలుదేరాను.

దారిలో ఒక స్టాప్ సైన్ వచ్చింది. అంటే "ఆగుము. వెళ్ళుము" అనే సూచన అనమాట. అమెరికా రూలు ప్రకారం అక్కడ మనం పూర్తిగా ఆగి, అటు, ఇటూ, అన్ని వేపులూ చూసి అప్పుడు ముందుకు వెళ్ళాలి. ఇండియాలో కూడా అదే రూలు కానీ అది సర్వ స్వాతంత్ర్య దేశం కాబట్టి ఎవరి రూలు వారు పెట్టుకుని వారి ఇష్టా ఇష్టాలని బట్టి దూసుకు పోతారు. ఒక వేళ ఆగితే వెనకాల వాడు ఎలాగా ఆగడు కాబట్టి పెద్ద శబ్దం వస్తే వాడు మనల్ని గుద్దేశాడు అని తెలుస్తుంది. అమెరికా కాబట్టి నేను కాస్త అలవాటైన ఆంధ్రా లాజిక్ వాడి ..అంటే "ఈ అర్ధ రాత్రి ఎవడు చూసి చచ్చాడులే" అని ఈ స్టాప్ సైన్ దగ్గర ఆగీ, ఆగకుండా ఆ స్టాప్ సైన్ దాటేశాను. సరిగ్గా మరో అర మెయిలు వెళ్ళానో లేదో మరో స్టాప్ సైన్, మళ్ళీ అదే లాజిక్...అయ్యాక దిగ్విజయంతో మూడో సారి కూడా జై ఆంజనేయా అనుకుంటూ దూసుకుపోతూ ఉన్న ముహూర్తంలో నా కారు వెనక్కాల

అద్దంలో దేదీప్యంగా ఎరుపు, నీలం మిరుమిట్లు కొలిపే తెలుపు రంగులు వెలిగి గయ్యో, గయ్యో మని సైరన్ వినపడగానే నా కొంప మునిగింది అనీ, పోస్లే రెండు స్టాప్ సైన్లు దొరక్కుండా ఒక్క దానికే కదా ఈ "అమెరికాపు" కి దొరికాను అని ఆనందపడ్డాను. ఇక్కడ "అమెరికాపు" అనగా నా వెనకాల పడిన కాపు, "అమెరికమ్మ" వగైరా అమెరికేస్ట్ తాలూకు మనిషి కాదు అనియూ, నీలం బట్టలు వేసుకుని, బొడ్డుకి ఒక పక్కన తుపాకీ, మరో పక్కన కత్తీ మనకి కనపడేలా పెట్టుకున్న అమెరికా "కాప్" అని అందరూ ముద్దుగా పిల్చుకునే పోలీసు వెంకట స్వామి అని సవినయంగా విన్నవించుకుంటున్నాను.

సరే, బావుండదు కదా, వెంకట స్వామి గారు ఏమన్నా అనుకుంటాడేమో అనీ, అంతే కాక అమెరికా రూలు ప్రకారం ""కదిల్తే కాల్చేస్తారు" కాబట్టి నేను నా కారు పక్కకి ఆపి అంగుళం కూడా కదలకుండా నా సీటులో బిగుసుకు పోయాను. యధా ప్రకారం మామూలు నీలం బట్టలు కాకుండా అంతకంటే ఘోరంగా, భయంగా ఉండే నలుపు దుస్తులు ధరించుటే కాక, శారీరక వర్ణం కూడా దానికి సంపూర్ణంగా మేచ్ అవుతున్న కారు నలుపు రంగుతో శోభిల్లుతున్న ఆ ఆరడుగుల అందగాడైన పోలీసు వెధవ నా డ్రైవర్ సీటు దగ్గరకి వచ్చి , నేను ఆ అద్దం కిందకు దింపగానే రెండు అడుగులు వెనక్కి వేసి పిస్తోలు బైటకి తీసి నా కేసి గురిపెట్టి గుర్రు గుర్రు అన్నాడు ఏమిటేమిటో. "ఇప్పుడేం కొంప మునిగిందని ఈ టెక్సన్ వీరుడు ఇంత ఓవర్ ఏక్షన్ ఎందుకు చేస్తున్నాడా" అని ఆశ్చర్యపోతూ ఉండగా నా ట్యూబ్ లైట్ టక్కున వెలిగి ఆ ఓవర్ ఏక్షన్ కి కారణం తెలిసిపోయింది. పాపం, ఏ నాడూ కనీసం సిల్క్ చీర కట్టుకున్న అందమైన ఆంధ్రా వనితలనే చూడని ఈ మానవుడు హఠాత్తుగా తెల్ల చీర ముసుగులో అర్ధ రాత్రి కారు నడుపుతూ ఉన్న నన్ను చూసి ఏ దెయ్యమో, భూతమో అని అంత భారీ మనిషీ భీరువై హడిలి చచ్చిపోయి స్వయం ప్రాణ రక్షణార్థం చిన్న పిస్తోలుని బైటకి తియ్యడంలో ఆశ్చర్యం ఏముందీ? ఇంకా నయం, అదే మన ఆంధ్రా పోలీసు అయితే పిస్తోలూ, గిస్తోలూ ఉండవు కాబట్టి, లాఠీ అక్కడే పారేసి, "బాబోయ్ దెయ్యం, కాపాడండి" అంటూ పరిగెట్టి పారిపోయి బలుసాకు తినే వాడు. కానీ ఈ "అమెరికాపు" అక్కడే ఉండి కాస్త భయపడుతున్నాడేమో అనిపించి నేను రెండు చేతులూ సాధ్యమైనంత పైకి ఎత్తేసి, వాడికి అభయం ఇవ్వగానే వాడు కొంచెం ధైర్యం తెచ్చుకుని, ఎందుకైనా మంచిదని వాడి కారులో ఉన్న మరో పోలీసుని తోడు తెచ్చుకుని నా డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు వగైరాలు రాసుకుని టికెట్ ఇచ్చాడు. ఈ తతంగంలో నా బుర్ర పాదరసంలా పని చేసి పోనీ ఓ వంద డాలర్లు వాడికి కనపడేటట్టు పైకి తీద్దామా అనుకున్నాను కానీ వెధవది మన దగ్గర ఏనాడూ పది డాలర్లు మించి ఉండవు కనకా, ఉన్నప్పటికీ శరీరం చుట్టూ చుట్టుకున్న తెల్ల చీరలో డబ్బు దాచుకోవాలి అనే ముందు చూపు లేకా, ఒక వేళ ఉన్నా లుంగ లా చుట్టుకునే చీరల్లో ఈ ఆడంగులు డబ్బులు దాచుకునే టెక్నిక్ తెలియకా, తెలిసినా అలాంటి వంద డాలర్ల పిచ్చి వేషాలు వేస్తే అప్పటికప్పుడే బేడీలు వేసేసి, వీడియోలు తీసి టీవీలో చూపించే కార్యక్రమం లేకుండానే కారాగారానికి పట్టుకు పోతాడు అనీ ఆ పాదరసాన్ని ఆ అర్ధరాత్రి ఆవిరి చేసేశాను. ఇలాంటి పరిస్థితిలో ఇండియాలో అయితే వంద రూపాయలకీ, వెంకట స్వామిని కొనుక్కునే సదవకాశం ఉండేది, ఆ మాత్రం కూడా ఇవ్వ లేక పోతే అతను అమ్మా, ఆలీ అని తిట్టేసి , కారు టైర్లు కోసేసి పోతాడు అంతే కానీ ఇలా టికెట్లు ఇవ్వడం, ఆ తరువాత కోర్టుకి రమ్మనడం లాంటి టైం వేస్ట్ పనులు ఉండవు.

ఇంతకీ ఆ నాటి టికెట్ సారాంశం ఇంటికెళ్ళి చూసుకోగానే "హోరి దొంగ వెధవా" అనుకోక తప్ప లేదు. ఎందుకంటే ఆ పోలీసు వాడు నేను పావు గంటలో "ఆగుము" అనే స్టాప్ సైన్లు దగ్గర ఆగకుండా దాటుకుంటూ దూసుకుపోయినట్టూ, అందు వలన ఏదో ఫైన్ కట్టడం కాక చచ్చినట్టు ఫలానా రోజున కోర్టుకి వచ్చి జడ్జీ గారికి సంజాయిషీ ఇచ్చుకుని ఆయన వేసిన శిక్ష అనుభవించి ఆనందించవలయును అనియూ ఆ తాఖీదులో రాసి ఉంది. అంటే వాడు ఆ కటిక చీకట్లో నా కారు వెనకాల లైట్లు

వేసుకోకుండా, నా కారు వెనక ఎవరూ లేరు అనే భ్రమలో నన్ను మోసం చేసి ఫాలో అయి పట్టుకున్నాడన మాట. అన్నట్టు మర్చిపోయాను. అప్పుడు నా వేషం చూసి ఖంగు తిని నేను కాస్త మందులో ఉన్నానేమో అనుకుని రోడ్డు మీద తిన్న గీత మీద నడవమని వాడు నాకు వాకింగ్ పరీక్ష కూడా పెట్టాడు. కానీ నాకు చీర కట్టుకుని నడవడం లో ప్రాక్టీసు లేదు మొర్రో అని మొత్తుకుంటూ కాస్త మాటా, బాటా తూలిన మాట వాస్తవమే కానీ, వాడు దయ తలిచి ఈ తాఖీదులో అది రాయ లేదు. నిజంగా తాగేసి ఉన్నాను అని అపార్ధం చేసుకుంటే అప్పుడే అలాగే చీర మార్చుకుని పేంటు వేసుకోనీకుండానే జైలుకి పట్టుకు పోయే వాడు కదా!

ఆ తాఖీదులో ఆదేశించిన విధంగా నేను నిర్ణీత సమయానికి సదరు కోర్టుకి వెళ్లాను. అవును ...సొంత కోట్లూ, లక్షలూ లేవు కాబట్టి అనిల్ కుమార్ దగ్గర కోటు అద్దెకి తీసుకుని, టై కట్టుకుని అమెరికా ఆనవాయితీ ప్రకారం ఖూనీ కోరులా దర్జాగానే వెళ్లాను. రూలు ప్రకారం నన్ను పట్టుకున్న పోలీసు కూడా వస్తాడు కదా అని, వాడు పాటించవలసిన రూల్స్ అన్నీ బట్టీ పట్టేసి పెద్ద క్రిమినల్ లాయర్ లా నా కేసు నేనే వాదించుకుని పోలీసు తప్పు చేశాడు కాబట్టి నా మీద మూడు స్టాప్ సైన్ దాటేసిన కేసులో జడ్జీ గారు జరిమానా వెయ్యకుండా వదిలేస్తాడేమో అని ఆశ. తీరా చూస్తే ఆ రోజు ఆ పోలీసు కోర్టుకి రానే లేదు. "హమ్మయ్య. వాది కోర్టు ఎగ్గొడితే కేసు కొట్టేస్తారు కదా అని నేను ఆశ పడితే అసలు నేను అక్కడ ఉన్న విషయం కూడా ఎవరూ పట్టించుకోకుండా జడ్జీ గారూ, ప్రోసిక్యూటర్ గారూ మాట్లాడేసుకుని కేసు మరో నెలకి వాయిదా వేసేశారు. వెధవది, జడ్జీ గారి ముందు అందంగా కనపడాలని చచ్చేటట్టు గంట సేపు చేసుకున్న మేకప్ అంతా వేస్ట్ అయిపోయింది. ఇలా మరో రెండు సార్లు జరగగానే అనిల్ కుమార్ ఇక కోట్లు అప్పివ్వను అనీ, మా ప్రొఫెసర్ గారు శలవు ఇవ్వను అనీ మొండికేశారు. పైగా "ఇక్కడ చదువుకోడానికి వచ్చావా? వెధవ విధవ వేషాలు వెయ్యడానికి వచ్చావా?" అని ఆయన ఇచ్చే ముష్టి జీతం నెలకి మూడు వందలకి సరి పడా చీవాట్లు కూడా పెట్టాడు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మా ప్రొఫెసర్ గారు. ఇక ముచ్చటగా మూడో సారి పోనీ మళ్ళీ ఆ తెల్ల చీర కట్టుకుని ముసుగు వేసుకుని వెళ్తే జడ్జీ గారు వితంతువుల మీద జాలి పడే అవకాశం ఉందేమో అని ఓ క్షణం అనిపించినా నా ఆలోచనకి నాకే భయం వేసి సీదా, సాదాగా కోర్టుకు వెళ్ళగానే నా కొంప మునిగి , ఈ సారి ఆ నల్ల పోలీసూ, వాడికి సాక్ష్యంగా రెండో మెక్సికన్ పోలీసూ రంగ ప్రవేశం చేశారు నా ప్రాణాలకి. వాళ్ళని చూడగానే నా మైండ్ బ్లాక్ అయిపోయింది. ఒక వేళ అవకపోయినా అది ఉపయోగించి. నేను బట్టీ పట్టి వాళ్ళని బోనులో నుంచో పెట్టి కడిగేద్దామని బట్టీ పట్టిన ప్రశ్నావళి అడిగే అవకాశం ఇవ్వకుండానే సదరు జడ్జీ గారు వాళ్ళకి నన్ను చూపించి "మీరు పట్టుకున్నది ఈ వ్యక్తినే నా?" అని అడిగారు. ఆ వెధవలిద్దరూ నన్నో సారి చూసి "అవును" అనగానే నాకు భలే సిగ్గు వేసింది. ఎందుకంటే, మూడు నెలల క్రితం అర్ధ రాత్రి పూట పవిత్ర తెలుగు బామ్మ వేషమూ మరియు విభూతి బొట్టు వేషంలో ఉన్న ఆ నాటి నేనూ, ఈ రోజు పంట్లాము, చొక్కా, టై కట్టుకుని, అప్పటికి తిరిగి మొలిచిన నూనూగు మీసాలతో ఉన్న ఈ నాటి నేనూ ఒకరే అని గుర్తు పట్టేసారంటే నా డ్రామా మేకప్ సరిగ్గా పాత్రోచితంగా లేదని అర్ధం కదా!

ఏమైతేనేం, మళ్ళీ యధాప్రకారం నేను అక్కడ ఉన్న విషయం కూడా పట్టించుకోకుండా జడ్జీ గారు "పైన కిటికీ దగ్గరకి వెళ్లి వంద డాలర్లు ఫైన్ కట్టు" అని నా కేసు కాగితాల మీద సంతకం పెట్టేసి "నెక్స్ ట్" అనగానే నాకు గొంతు పెగిలి "సర్, బాట్.. హానరబుల్ సార్." అని నా వాదన వినిపించబోయాను. అప్పుడు ఆయన "గుడ్, పైన కిటికీ దగ్గర కెళ్ళి రెండు వందలు ఫైన్ కట్టు " అన్నాడు. ఈ ఆట మరో సారి ఆడుకోగానే ఆ జరిమానా ఆరు వందలకి పెరిగి పోయి, మూడు స్టాప్ సైన్ల ఖరీదు రెండు నెలల జీతం అనియూ, ఇలాంటి కేసుల్లో అమెరికాలో పోలీసుల మాట జడ్జీ జవదాటరు సుమా అనీ తెలిసిపోయింది. ఇక

నాలుగో సారి ఆయన "బైలిఫ్" అని కోర్టు పోలీసుని కూడా పిలవగానే మనది కోర్టు ధిక్కారం క్రింద ఈ పెద్దాయన అపార్థం చేసుకున్నాడు అనీ, దానికి శిక్ష గా అమెరికారాగారం నిజంగా ఎలా ఉంటుందో నాకు ఓ సారి చూపించాలని సరదా పడుతున్నాడనీ నా బ్రిలియంట్ బుర్ర లో పాదరసం మళ్ళీ ప్రవహించింది. నా తదుపరి ప్రయత్నాలు విరమించి నోరూ, వగైరాలు మూసుకుని క్రెడిట్ కార్డుతో జరిమానా కట్టేసి అమెరికారాగారం ప్రత్యక్షంగా చూసే అవకాశం పోగొట్టుకున్నాను. అదే నా మొట్టమొదటి అమెరికోర్టు ప్రవేశం. ఇలాంటి చిన్న చిన్న ట్రాఫిక్ కేసుల్లో అమెరికా జడ్జీలు పోలీసుల మాటా, వాడి దగ్గర ఉన్న రాడార్ సమాచారం నమ్ముతారు కానీ మన వితండ వాదం వింటూ సమయం వృధా చేసుకోరు అని ఆ రోజు నేను నేర్చుకున్న నీతి.

ఇది చదివి "ఇలాంటి దగుల్బాజీ పనులు కూడా చేసావన్న మాట." అని నిట్టూర్చింది మా క్వీన్ విక్టోరియా. అసలు అమెరికా పోలీసు వ్యవస్థ మీద నేను పట్టిన దీక్షకీ, నా పట్టుదలకి నన్ను మెచ్చుకోవడం బదులు, అక్కడికి నేను ఏదో అనేక రకాల దగుల్బాజీ పనులు చేసుకుంటూ బతుకుతున్నట్టూ, వాటిల్లో ఇది కేవలం మొదటిది మాత్రమే అనే ధ్వని ఆ నిట్టూర్పులో నాకు స్పష్టంగా వినపడింది. కానీ ఏం చేస్తాం. తీగె లాగితే డొంక అంతా కదుల్తుందేమో? ఎందుకొచ్చిన గొడవ. ఈ చెవిలో విని ఆ చెవిలో నుంచి వదిలెయ్యడం అలవాటు అయిపోయిందిగా! అప్పుడప్పుడు అమెరికాలో ట్రాఫిక్ పోలీసుకి దొరకని వాడెవడూ? తప్పించుకోడానికి నానా రకాలుగా వేషాలు వెయ్యంది ఎవడూ?

❖❖❖❖❖



❖❖❖❖❖

# పేదకవి (ఫిరదౌసి)


ఫిరదౌసి జీవితంలో ఒక విషాద దుస్సంఘట నను ఆధారంగా చేసుకొని ఒక రసవత్తరమైన కావ్యాన్ని జాషువగారల్లి తెలుగు సాహితీ వేత్తలు ,కవులు,పండితులు అమితంగా మెచ్చుకొనే రీతిన వ్రాశారు . జాషువా చాల హార్ధికంగా వ్రాసే కవి అని యావదాంధ్రానికీ తెలుసు . వారు విజయవాడలో చెళ్ళ పిళ్ళ వెంకట శాస్త్రిగారి చేత గండ పెండేరం తొడిగించుకొన్న అదృష్ట శాలి . ఆయన వ్రాసిన 'స్మశాన వీధి', ' తాజమహలు', ' జీవన ప్రభాతం' , గబ్బిలం' మొదలగు కావ్యాలు సరసులైన సాహిత్యవేత్తల్నే గాక , కాలేజీ విద్యార్థులను గూడ ఉత్తూత లూగించినవి . ఆ కవి వ్రాసిన కావ్యాల్ని మళ్ళీ ఎవరు వ్రాసినా అవి ఎవర్నీ ఆకర్షించవు అనేది పరమ సత్యం . సుందరాచారికీ జాషువా పద్యాలంటే ఎంతో ఇష్టం, మెప్పు. అలాంటప్పుడు అమిత ప్రసిద్ధి చెందిన 'ఫిరదౌసి' కావ్యాన్ని మళ్ళీ తనెందుకు వ్రాయాలి? ఈ ప్రశ్న నేను సుందరాచారికే వేశాను. ఆయన చెప్పిన సమాధానమిది.

"భారతము, రామాయణం వ్యాసుడు , వాల్మీకి వ్రశారు. కానీ కవిత్రయం వారు , గోనబుద్ధారెడ్డి మొ॥ వారు ఆ గ్రంధాలనే ఎందుకు తెనిగించారు?అంటే సర్వాంధ్రులకూ భారత, రామాయణాలు సంస్కృతంలో వుంది .అవి అర్థం కావని మళ్ళీ వ్రాశారు అలాగే ' ఫిరదౌసి' కావ్యం వృత్తాలతో చాలా గంభీరంగా సాగుతుంది . అది సామాన్యులకు,బడి పిల్లలకు అర్థం కాదు . అలాంటి వాళ్లకు ఫిరదౌసి కథ నందజేయాలని ఉద్దేశించి నేను మిక్కిలి తేలికైన భాషలోకి మార్చాను. జాషువా చెప్పిన కథ నర్థం చేసుకోడానికి నా కావ్యం ముందు చదివితే ఎంతో సహాయంగా ఉంటుందని ఆ కథను మళ్ళీ వ్రాశాను . నేను జాషువాతో పోటీపడి ఈ కావ్యాన్ని వ్రాయలేదు. ప్రతి నిముషమూ జాషువా ఎంతో గొప్పవాడు అనుకొంటూనే నేనీ కావ్యాన్ని తేటగీతులతో వ్రాసాను. నా కావ్యం బాగుందని తోచి నాకు ఆప్త బంధువు, పరమ మిత్రుడైన శ్రీ కపిస్థలం రంగాచార్లకు దీని నంకితం చేసాను. " ఈ మాటలు నేను కనకమ్మ సత్రం అనే ఊరిలో ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న రోజుల్లో చెప్పిన మాటలు .

' ఫిరదౌసి' ఇతి వృత్తంపై ఎందుకింత ప్రేమంటే ఫిరదౌసికి అమిత ఆత్మాభిమానం ఉండేది . ఆ ఆత్మాభిమానంపై ఎవడు దెబ్బ వేసినా వాడు సుల్తానే ఔ గాక తప్పకుండా ఎదురు తిరుగుతాడు . సుందరాచారి ఈ ఆత్మాభిమానంతోనే పెద్ద విద్యాధికారినెదిర్చి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశాడు . ' ఫిరదౌసి' కావ్యం వ్రాయడానికి ఇదీ కారణమై ఉండవచ్చును . జీవితంలో ఏర్పడిన అనుభవ సామ్యము ఈ కవనానికి కారణమై ఉండవచ్చునని నేనూహిస్తాను .

తన కవిత పిల్లలనెలా ఆకర్షిస్తుందో చూడాలని మా బడిలోనే ఒక చిన్న సాహిత్య సమావేశాన్ని ఏర్పాటు చేసాను . తానే ఈ కావ్యం చదివి పిల్లల్ని చాలా ఆకర్షించాడు సుందరాచారి. ఆటను చాలా చక్కని ఉపన్యాసకుడు .తన మాటలతో పద్యాలతో పిల్లల్ని చాలా ఆకర్షించాడు. జాషువా పయాన్ని ఒక దాన్ని మాత్రం ఉపయోగించాడు . తక్కినవన్నీ తన పద్యాలే.

❖❖❖❖❖




Designed by DSLRCREW

# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

### Welcome to Telugu Language School.

| **We provide:** | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

**Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.**

| | | |
|---|---|---|
| **Our Schools:** | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details, Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ






# Kameswari



| | | |
|---|---|---|
| Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time. | **AUGUST 2019**<br>శ్రీ వికారి సంవత్సర<br>ఆషాఢ బ అమావాస్య to భాద్రపద శు పాడ్యమి | Su – Suddha Ba – Bahula/Krishna<br>Va – Varjyam R – Raahu Kaalam<br>Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).<br>Times applicable in NSW ACT VIC. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | పండుగలు/శలవలు<br>5- Bank Holiday<br>9– వరలక్ష్మి వ్రతం<br>15–శ్రావణ పూర్ణిమ<br>23– కృష్ణాష్టమి | **4**<br>శు తదియ 2:36<br>శు చవితి 23:17<br>పుబ్బ 8:38<br>వ 15:07 to 16:33 | **11**<br>శు ఏకాదశి 15:14<br>జ్యేష్ఠ 3:30<br>వర్జ్యం లేదు | **18**<br>బ విదియ 3:13<br>పూర్వాభద్ర 21:25<br>వ 1:34 to 3:23 | **25**<br>బ నవమి 12:37<br>రోహిణి 8:47<br>వ 0:36 to 2:14<br>వ 14:18 to 15:53 |
| **MON**<br>R - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:48 17:14<br>8 6:42 17:19<br>15 6:35 17:24<br>22 6:27 17:29<br>29 6:18 17:34 | **5**<br>శు పంచమి 20:25<br>ఉత్తర 6:13<br>వ 13:57 to 15:26 | **12**<br>శు ద్వాదశి 16:28<br>మూల 5:15<br>వ 3:32 to 5:15<br>వ 15:41 to 17:25 | **19**<br>బ తదియ 5:38<br>ఉత్తరాభద్ర పూర్తి<br>వ 8:10 to 9:57 | **26**<br>బ దశమి 11:30<br>మృగశిర 8:27<br>వ 16:28 to 18:00 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 7:21 17:32<br>8 7:14 17:37<br>15 7:06 17:43<br>22 6:57 17:49<br>29 6:47 17:55 | **6**<br>శు షష్ఠి 17:54<br>హస్త 4:19<br>వ 11:50 to 13:20 | **13**<br>శు త్రయోదశి 18:12<br>పూర్వాషాఢ 7:19<br>వ 16:08 to 17:54 | **20**<br>బ చవితి 7:56<br>ఉత్తరాభద్ర 0:16<br>వ 13:35 to 15:21 | **27**<br>బ ఏకాదశి 9:35<br>ఆరుద్ర 7:22<br>వ 18:32 to 20:01 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **7**<br>శు సప్తమి 16:02<br>చిత్ర 2:51<br>వ 8:15 to 9:48 | **14**<br>శు చతుర్దశి 20:15<br>ఉత్తరాషాఢ 9:45<br>వ 14:13 to 16:00 | **21**<br>బ పంచమి 9:58<br>రేవతి 2:54<br>వర్జ్యం లేదు | **28**<br>బ ద్వాదశి 7:02<br>పునర్వసు 5:41<br>వ 12:55 to14:21 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **1** ● ఆషాఢం<br>బ అమావాస్య 13:10<br>పుష్యమి 16:42<br>వ 2:22 to 3:48 | **8**<br>శు అష్టమి 14:53<br>స్వాతి 2:00<br>వ 7:35 to 9:10 | **15** ●<br>శు పూర్ణిమ 22:23<br>శ్రవణం 12:34<br>వ 17:02 to 18:50 | **22**<br>బ షష్ఠి 11:31<br>అశ్వని5:18<br>వ 0:54 to 2:39<br>వ 15:36 to 17:20 | **29**<br>బ త్రయోదశి 3:52<br>పుష్యమి 3:21<br>వ 14:41 to 16:06 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **2** శ్రావణం<br>శు పాడ్యమి 9:41<br>ఆశ్లేష 13:58<br>వ 4:02 to 5:27 | **9**<br>శు నవమి 14:22<br>విశాఖ 1:55<br>వ 6:00 to 7:38 | **16**<br>బ పాడ్యమి పూర్తి<br>ధనిష్ఠ 15:25<br>వ 23:30 to 1:17 | **23**<br>బ సప్తమి 12:34<br>భరణి 7:05<br>వ 19:40 to 21:20 | **30** ●<br>బ చతుర్దశి 0:19<br>బ అమావాస్య 20:32<br>ఆశ్లేష 0:37; మఖ 21:43<br>వ 11:10 to 12:34 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **3**<br>శు విదియ 6:07<br>మఖ 11:17<br>వ 0:37 to 2:03<br>వ 18:24 to 19:49 | **10**<br>శు దశమి 14:28<br>అనూరాధ 2:24<br>వ 8:16 to 9:56 | **17**<br>బ పాడ్యమి 0:45<br>శతభిషం 18:21<br>వర్జ్యం లేదు | **24**<br>బ అష్టమి 13:00<br>కృత్తిక 8:15<br>వర్జ్యం లేదు | **31** భాద్రపదం<br>శు పాడ్యమి 16:41<br>పుబ్బ 18:39<br>వ 4:42 to 6:06 |

Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)


ARA VAULTS
SAFE DEPOSIT BOXES
SECURE YOUR VALUABLES
BULLION
JEWELLERY
DOCUMENTS
DATA
CURRENCY
WESTERN SYDNEY'S
MOST SECURE SAFE DEPOSIT BOXES
OWNED & OPERATED BY INDUSTRY EXPERTS
Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.
PH: 02 8326 7907
aravaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian


**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Price as at 28/6/2018 until sold.*